KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

| | | |
|---|---|---|
| చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం |
| కర్నూలు | కడప | నెల్లూరు |

గురువారం 4 జూన్ 2026 పేజీలు 16



- సీఎస్ సాయి ప్రసాద్, సీఈఓ వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లతో సమీక్ష
- అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని ఆదేశం
- మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపునకు సూచనలు

# సార్ అమలు పై సమీక్షా

## ఆన్ లైన్ లో హాజరైన కలెక్టర్

**తిరుపతి బ్యూరో జూన్ 3 మనసులో మాట:**

బుధవారం అమరావతి సచివాలయం నుండి ఓటరు జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ 2026) కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమీక్షలో తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ.. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు మరియు అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, జిల్లాలో సార్2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితా వివరాల ను కచ్చితంగా డూప్లికేట్ నమోదు గుర్తింపు, చిరునామా మార్పులు, చేర్పులు మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను బి ఆన్ లైన్ లో హాజరైన కలెక్టర్ ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి సర్వే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన చేపట్టి ఓటరు జాబితాల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



సూర్యప్రభపై సారంగపాణిగా భక్తులను కటాక్షించిన

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు

## దివ్య తేజోమయ రూపంలో స్వామివారి దర్శనం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)జూన్ 3 :**

నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం ఉదయం స్వామివారు సారంగపాణి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు.సూర్యకిరణాల తేజస్సును తలపించే ఈ వాహనసేవలో స్వామివారి అపూర్వ రాజసం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది.

**కర్పూరహారతులతో మార్మోగిన నారాయణవనం**

స్వామివారి విహార మార్గమంతా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు,

## మే నెలలో రికార్డు స్థాయిలో 1.21 కోట్ల లడ్డూల విక్రయం



2




16

## ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

## దోష రహిత ఓటర్ల జాబితా ధ్యేయంగా సర్..



2

- ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకం
- ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం సర్ ప్రక్రియ ప్రాథమిక ఉద్దేశం

# మే నెలలో రికార్డు స్థాయిలో 1.21 కోట్ల లడ్డూల విక్రయం

- రోజుకు సగటు 4.08 లక్షల లడ్డూల తయారీ
- నాణ్యమైన లడ్డూల తయారీకి విశేష కృషి చేస్తున్న టీటీడీ పోటు విభాగం



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 3 కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానంతరం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వీకరించే శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు ఈ ఏడాది మే నెలలో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో టీటీడీ లడ్డూ ఉత్పత్తిని కూడా విస్తృతంగా పెంచి, ఎలాంటి కొరత లేకుండా ప్రసాదాలను అందిస్తోంది. ఈ ఏడాది మే నెలలో మొత్తం 1,21,35,528 లడ్డూలు విక్రయమయ్యాయి. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది లడ్డూల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. 2024 మే నెలలో 1.01 కోట్ల లడ్డూలు విక్రయమవ్వగా, 2025లో 1.10 కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం 2026లో 1.21 కోట్లకు పైగా విక్రయాలు నమోదవడం విశేషం.

రోజుకు 4 లక్షలకుపైగా లడ్డూల తయారీ

శ్రీవారి ప్రసాదాల తయారీలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న టీటీడీ, రోజుకు సగటున 4.08 లక్షల లడ్డూలను తయారు చేస్తోంది. సాధారణ రోజుల్లో 4 లక్షల నుండి 4.5 లక్షల వరకు లడ్డూలు తయారవుతుండగా, ప్రత్యేక సందర్భాల్లో ఉత్పత్తిని మరింత పెంచుతోంది.

లడ్డూ తయారీకి 68 టన్నుల ముడి పదార్థాల వినియోగం

అత్యంత పవిత్రమైన శ్రీవారి ప్రసాదమైన లడ్డూల తయారీ కోసం రోజువారీగా 68 టన్నులకు పైగా ముడి పదార్థాలను టీటీడీ వినియోగిస్తోంది. లడ్డూ తయారీకి రోజుకు సుమారు 32 టన్నుల చక్కెర, 16 టన్నుల శెనగపిండి, 16 టన్నుల నెయ్యి, 3.5 టన్నుల జీడిపప్పు, 2 టన్నుల ఎండుద్రాక్ష, 400 కిలోల యాలకులు, 800 కిలోల కలకండ వినియోగిస్తున్నారు.ఒక్క చిన్న లడ్డూ తయారీకి సగటున 167 నుండి 170 గ్రాముల ముడి పదార్థాలను ఉపయోగిస్తున్నారు. ఇందులో సుమారు 78 గ్రాముల చక్కెర, 39 గ్రాముల శెనగపిండి, 36 గ్రాముల నెయ్యి, 7 గ్రాముల జీడిపప్పు, 3 గ్రాముల ఎండుద్రాక్ష తదితర పదార్థాలు ఉంటాయి.

జీఐ గుర్తింపు – ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన "తిరుపతి లడ్డూ"కు భారత ప్రభుత్వం జియోగ్రాఫికల్ ఇండికేషన్ గుర్తింపును మంజూరు చేసింది. అదేవిధంగా లడ్డూ తయారీ, విక్రయాలకు సంబంధించి ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కూడా టీటీడీకి లభించింది. దీంతో శ్రీవారి లడ్డూ నాణ్యత, ప్రామాణికత మరింత బలోపేతమైంది.

అత్యాధునిక సాంకేతికతతో నాణ్యత నియంత్రణ

ప్రసాదాల తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల్లో ఎలాంటి మలినాలు లేకుండా చూసేందుకు శ్రీవారి పోటులో రెండు అత్యాధునిక ఏఐ ఆధారిత కలర్ సార్టింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ముడి పదార్థాల్లోని మలినాలను తొలగించి అత్యుత్తమ నాణ్యత గల ముడి సరుకులను మాత్రమే వినియోగిస్తున్నారు. అలాగే పోటు విభాగానికి అవసరమైన అన్ని ముడి సరుకులను కొనుగోలు విభాగం సేకరించి, ప్రయోగశాల పరీక్షలు నిర్వహించిన అనంతరమే వినియోగానికి అనుమతిస్తోంది.

సంప్రదాయ దిట్టం ప్రకారమే తయారీ

శ్రీవారి ప్రసాదాల తయారీలో 1950, 1951 సంవత్సరాల్లో టీటీడీ ఆమోదించిన సంప్రదాయ "దిట్టం" ప్రమాణాలను నేటికీ ఖచ్చితంగా పాటిస్తున్నారు. నిత్య, వార, పక్ష, మాస, నక్షత్ర, సాలకట్ల ఉత్సవాలకు అనుగుణంగా సుమారు 20 రకాల అన్నప్రసాదాలు, 25 రకాల పణ్యారాలను సిద్ధం చేస్తున్నారు.

24 గంటలూ నిరంతరాయంగా సేవలు

శ్రీవారి పోటులో రెండు షిఫ్టుల్లో సుమారు 700 మంది శ్రీవైష్ణవ బ్రాహ్మణులు భక్తి శ్రద్ధలతో 24 గంటలూ సేవలందిస్తూ లడ్డూ ప్రసాదాల తయారీలో పాల్గొంటున్నారు. వీరికి టీటీడీ సిబ్బంది, పర్యవేక్షకులు సహకరిస్తున్నారు.

# దోష రహిత ఓటర్ల జాబితా ధ్యేయంగా సర్



**చిత్తూరు జూన్ 3(మనసులో మాట) :**

ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం సర్ ప్రక్రియ ప్రాథమిక ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో చిత్తూరు అర్బన్ పరిధిలో సర్ ప్రక్రియ ప్రాథమిక ఉద్దేశం అమలపై సంబంధిత బిఎల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూక్షేత్రస్థాయిలో బీఎల్వోలు, బీఎల్వో సూపర్వైజర్ల పాత్ర ముఖ్యం సర్ స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాలి అని పేర్కొన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత కృషి జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం గరిష్టంగా 1000 మంది ఓటర్లకు మాత్రమే పరిమితం కావాలని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై నిబంధనల ప్రకారం హేతుబద్ధీకరణ జరగాలన్నారు. ఈ సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. మరల 15 రోజులకు ఒకసారి బి ఎల్ వో ల తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, 2002 ఓటర్ల జాబితాను మరియు 2025 ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచుకొని మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు జిల్లాలో 95%సర్వే కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన డిప్యూటీ తహాల్దారులు ప్రతి బూత్ స్థాయి అధికారులతో ప్రతిరోజు సర్వే కార్యక్రమాల అమలపై ఫోన్లో తో మాట్లాడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మార్వో కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యప్రభపై సారంగపాణిగా భక్తులను కటాక్షించిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు


(మొదటి పేజీ తరువాయి)

మంగళ వాయిద్యాలు ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

సూర్యనారాయణుని మహిమను చాటిన సూర్యప్రభ వాహనం

సకల జీవరాశులకు చైతన్యాన్ని ప్రసాదించే సూర్యుడు ఆరోగ్యప్రదాత, జీవనాధారం. సూర్యమండల మధ్యలో విరాజిల్లే శ్రీమన్నారాయణుడే సూర్యనారాయణుడని శాస్త్రాలు పేర్కొంటాయి. ఈ మహాతేజోమయమైన సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సత్సంతాన ప్రాప్తి కలుగుతాయని పురాణాలు విశదీకరిస్తున్నాయి.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి 7 గంటలకు స్వామివారు చంద్రప్రభ వాహనంపై విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు. రథోత్సవం – శ్రీవారి కల్యాణోత్సవం వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవోపేత ఘట్టమైన రథోత్సవం ఉదయం 7.45 గంటలకు నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ, రాత్రి 8.30 గంటలకు శ్రీ పద్మావతి



సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరుగనున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ నాగరాజు, శ్రీ చెంగల్‌రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ యూనిట్ సమావేశాలలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు



**గూడూరు(మనసులోమాట)జూన్03:**

గూడూరు 2వ పట్టణం 4 వ క్లస్టర్ 18,15 యూనిట్లు సమావేశాలలో యూనిట్ ఇంచార్జ్ లు అబ్దుల్ రహీమ్, ఇశ్రాయేల్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల పక్షపాతి, ప్రజాసేవకుడైన ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబంతో సంతోషం గా ఉండాలని, రాజకీయంగాఇంకా ఉన్నత పదవులు పొంది ప్రజాసేవలో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో 4వ క్లస్టర్ కు సంబందించిన క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, యూనిట్ కో ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్ లు, బూత్ కో కన్వీనర్ లు, ఎ. ఎం. సి. డైరెక్టర్, దేవస్థానం మెంబర్లు, వార్డుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.


# సోమిశెట్టి చెంచురామయ్య ఆధ్వర్యంలో ఘనంగా పాశం జన్మదిన వేడుకలు



గూడూరు (మనసులో మాట) జూన్ 03: గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్యులు ఏ.ఎం.సి వైస్ చైర్మన్ సోమిశెట్టి చెంచు రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.అనంతరం భారీ అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల అభివృద్ధి కొరకు పనిచేస్తున్న ప్రజల ఎమ్మెల్యే గా గుర్తింపు పొందారు అన్నారు. భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని పేర్కొన్నారు. భవిష్యత్ లో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ,భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి సాయి కృష్ణ , వల్లంకొండ వెంకట సుబ్బయ్య, వల్లంకొండ సతీష్, వల్లంకొండ సురేష్ ,,కొండాభాస్కర్ ,తాలంకి సురేష్ ,సొల్లేటి ప్రసాద్ ,వాయుగుండ్లసుధాకర్ ,గాదం శెట్టి రత్తయ్య,జోగిపర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరకు డాక్టర్ మురుగన్‌కు ఆహ్వానం

**పలమనేరు జూన్ 3(మనసులో మాట ) :**



గంగవరం మండల కేంద్రంలోని గంగవరంలో ఈ నెల 6, 7, 8 తేదీలలో జరగనున్న గంగమ్మ జాతరకు డాక్టర్ మురుగన్‌కు గంగవరం గ్రామస్తులు ఆహ్వానం పలికారు. మంగళవారం డాక్టర్ మురుగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన గ్రామస్తులు, జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ మురుగన్ మాట్లాడుతూ... గంగమ్మ జాతర గ్రామ ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. జాతర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ఆహ్వానం అందించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కొత్త భవనానికి తరలింపు



**శ్రీకాళహస్తి జూన్ 03 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి టూ టౌన్ పరిధిలోని ప్రజలకు టూ టౌన్ పోలీసుల నుంచి కీలక సమాచారం అందింది. నంది సర్కిల్ వద్ద ఉన్న పాత టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సీతాలంబ గుడి సమీపంలోని కొత్త భవనానికి తరలించినట్లు పోలీసులు టూ టౌన్ సిఐ నాగరాజు తెలిపారు. గత నెల 18వ తేదీ రెండు కోట్ల 75 లక్షల రూపాయలతో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా నూతన భవనం ప్రారంభమయ్యింది. బుధవారం డీఎస్పీ నర్సింహమూర్తి ఆధ్వర్యంలో నూతన భవనంలోకి పూర్తిస్థాయిలో మార్పు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింహమూర్తి, సీఐ నాగరాజు సాంప్రదాయ దుస్తులలో నూతన భవనంలోనికి ప్రవేశించారు. ఇకపై ఇప్పటి నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఫిర్యాదులు, వినతులు మరియు ఇతర పోలీసు సేవల కోసం కొత్త పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. స్టేషన్ మార్పు విషయాన్ని ప్రజలందరూ గమనించాలని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కే. నాగరాజు కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో కొత్త భవనంలో కార్యకలాపాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

# "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ



**పలమనేరు జూన్ 3 (మనసులో మాట)**

పలమనేరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ మరియు బుక్‌లెట్‌ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, పలమనేరు మాజీ శాసనసభ్యులు డా. ఎన్. వెంకటేగౌడ ఆదేశాల మేరకు జూన్ 4 నుంచి 12వ తేదీ వరకు పలమనేరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా యకులుమాట్లాడుతూ....ఎన్నికల సమయంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అయితే రెండేళ్ల కాలంలో వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

**ప్రభుత్వ వైఫల్యాలు:**

ఆడబిడ్డ నిధి: ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామన్న హామీ ఇప్పటికీ అమలు కాలేదు. నిరుద్యోగ భృతి యువతకు నెలకు రూ.3,000 ఇస్తామన్న హామీని విస్మరించారు.కొత్త పెన్షన్లు: అర్హులైన వారికి ఇప్పటివరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు. వాలంటీర్ వ్యవస్థ: బలోపేతం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఉద్యోగుల డీఏలు పెంచుతామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా అమలు చేయలేదు. బాండ్ల రూపంలో ఇంటింటికీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిలో ఏ ఒక్క ముఖ్యమైన హామీని కూడా నెరవేర్చలేదని నాయకులు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలమనేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేద్దాంము ఈ కార్యక్రమంలో బాలాజీ నాయుడు, ఎస్ కే ఎస్ జాఫర్, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, మురళీకృష్ణ,చెంగారెడ్డి, ప్రహల్లాద, రాజారెడ్డి, నరేష్, శ్యామ్, మహేష్, రెడ్డప్ప రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చంద్రన్న, గిరి రాజారెడ్డి, హేమంత్, రాజేష్, బాబా తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్లం–శ్రీకాళహస్తి ప్రత్యేక బస్సు సర్వీసులకు ట్రయల్ రన్



**శ్రీకాళహస్తి జూన్ 03 (మనసులో మాట) :**

శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానానికి భక్తుల రాకపోకలను సులభతరం చేయడానికి తిరుపతి- గుడిమల్లం-శ్రీకాళహస్తి మార్గంలో ప్రత్యేక ప్యాకేజీ బస్సు సర్వీసులను ప్రారంభించేందుకు బుధవారం ట్రయల్ రన్ నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జగదీష్, మంగళం డిపో మేనేజర్ సుధాకర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ స్టార్ కృష్ణ సహకారంతో ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి మునిశేఖర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ స్టార్ కృష్ణ పాల్గొన్నారు. ప్రత్యేక బస్సులో వచ్చిన భక్తులకు దేవస్థానం తరపున మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం కల్పించారు. ట్రయల్ రన్‌లో భాగంగా ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు భక్తులతో కలిసి తిరుపతి నుంచి గుడిమల్లం, అక్కడి నుంచి శ్రీకాళహస్తి వరకు ప్రయాణించారు.ప్రతిరోజూ మూడు ట్రిప్పులుగా ఈ ప్రత్యేక బస్సులు నడవనున్నాయని, ఒక్క టికెట్ ధర రూ.105గా నిర్ణయించారని అధికారులు తెలిపారు. తొలి ట్రిప్పులో 70 మంది, రెండో ట్రిప్పులో 50 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి జూన్ 03 (మనసులో మాట) :**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, బుక్‌లెట్‌ను బుధవారం శ్రీకాళహస్తి పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొని పోస్టర్, బుక్‌లెట్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని, ప్రస్తుతం రైతులు, విద్యార్థులు, పేద కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, ఎరువుల కొరత సమస్యగా మారిందని, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 4 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర తారక శ్రీనివాసులు, ఉన్నం వాసుదేవ నాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి, కోగిలి సుబ్రమణ్యం, గున్నేరు కిషోర్ రెడ్డి, కంటా ఉదయ్, ఉత్తరాజి సర్వన కుమార్, మున్నా రాయల్, జై శ్యామ్ రాయల్ శ్రీహరి సురేష్, పులి రామచంద్ర, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్ను పోటుకు రెండేళ్లు' పోస్టర్ ఆవిష్కరణ



**రైల్వే కోడూరు జూన్ 3 మనసులో మాట:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 12వ తేదీ వరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమ పోస్టర్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యుడు కొరముట్ల శ్రీనివాసులు, కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కొండూరు అజయ్ రెడ్డి సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన కూటమి హామీలను నెరవేర్చడంలో చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజా ద్రోహానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, పుల్లంపేట జెడ్పీటీసీ రామ్‌నాథ్, విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఎంపీటీసీ రౌఫ్, ఆంజనేయులు, బండారు మల్లికార్జున, గని (రాజా), మురే శంకర్ రెడ్డి, రాజగోపాల్, సిద్దయ్య, డివి రమణ, వినోద్ కన్నా, లక్కిరెడ్డి రాజారెడ్డి, కొప్పల శంకరయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, కరిముల్లా, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి సారె సమర్పించిన అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి జూన్ 03 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి పట్టణంలోని కొండమిట్ట ప్రాంతంలో జరుగుతున్న శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో భాగంగా మాజీ దేవస్థాన చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా సారె సమర్పించారు.మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ సారెను ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, గత 18 ఏళ్లుగా గంగమ్మ తల్లి జాతరలో సారె సమర్పించే భాగ్యం కలుగుతోందని, అమ్మవారి ఆశీస్సులతో శ్రీకాళహస్తి ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య,పుట్టం రాజా ముదిరాజ్, శ్రీవారి సురేష్, ఆవుల శ్రీనివాసులు,శంకర్, షఫీ,చెంబెటి సురేష్,గోపి, బాలాజీ,రమణ,శ్రీను, విజయ్,మనీ,దినేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు .

---

# చిరు వ్యాపారుల ఆత్మవిశ్వాసం - పీఎం స్వనిధి

- - బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ



**బద్వేల్ మనసులో మాట , జూన్ 03 :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో ప్రారంభమైన పీఎం స్వనిధి (పీఎం స్వానిది ) యోజన వీధి వ్యాపారులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఆర్థిక బలం అందిస్తోందని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ అన్నారు. ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను ఆమె ఈ సందర్భంగా వివరించారు: గ్యారంటీ లేని రుణాలు: బ్యాంకు గ్యారంటీ లేకుండానే చిన్న వ్యాపారులకు సులభంగా రుణ సదుపాయం అందుతుందన్నారు, వడ్డీ రాయితీ: తీసుకున్న రుణాన్ని సమయానికి చెల్లిస్తే ప్రత్యేకంగా వడ్డీ రాయితీ లభిస్తుందన్నారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక క్యాష్‌బ్యాక్, ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయి. స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ ఈ పథకం దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తోందన్నారు. "చిన్న వ్యాపారుల కలలకు రెక్కలు తొడిగిన అద్భుతమైన పథకం - పీఎం స్వనిధి. 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే నినాదంతో మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పం తీసుకుంది. దేశ ప్రజల సంక్షేమం కోసం, దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ గారు నిరంతరం కృషి చేస్తున్నారు. నారిశెట్టి సుప్రజ, చైర్‌పర్సన్ తెలిపారు

# సూళ్లూరుపేట జెడ్పీ హైస్కూల్‌లో అనుమానితులకు డ్రగ్ టెస్టులు

**సూళ్లూరుపేట మే 3 (మనసులో మాట)**




తిరుపతి జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పోలీస్ శాఖ సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని సూళ్లూరుపేట సీఐ, ఎస్ఐ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల లో గంజాయి ముఠాల ను జెడ్పీ హైస్కూల్‌లో అనుమానితులకు వినూత్నమైన "ఎన్డిపిఎస్ డ్రగ్ టెస్ట్ కిట్" ద్వారా యూరిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు మాట్లాడుతూ..గంజాయి సేవించిన వారు గత రెండు నెలల కాలంలో ఎప్పుడు తాగినా ఈ కిట్ ద్వారా పాజిటివ్ అని తేలిపోతుందని హెచ్చరించారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని విచారించి గంజాయి సప్లయర్ల నెట్‌వర్క్‌ను గుప్పిట్లోకి తీసుకుంటామన్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వారిపై, వలస కార్మికుల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచామని..గంజాయి ముఠాల బ్యాంక్ లావాదేవీలను సైతం స్టడీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. గంజాయికి బానిసలైన వారు మారడానికి 2 నుండి 3 నెలల సమయం ఇస్తామని, అలవాటు మానుకుంటే కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానిస్తామని, లేనిచో కఠిన కేసులు పెడతామని స్పష్టం చేశారు.

# పవన్ కళ్యాణ్ ఒక మహాశక్తి.. ఆంక్షలతో అడ్డుకోవడం ఎవరి తరం కాదు




- **అత్తిగారి కృష్ణ ధ్వజం**

**రైల్వే కోడూరు, జూన్ 3 మనసులో మాట:**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేవలం ఒక వ్యక్తి కాదని, కోట్లాది మంది ఆశయాలకు ప్రతిరూపమైన ఒక మహాశక్తి అని జనసేన రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అత్తిగారి కృష్ణ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన జనసేనానిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. సొంత ఉనికిని కాపాడుకోవడానికే కాంగ్రెస్ నాయకులు ఇటువంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ నేతృత్వంలో.. కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయని వివరించారు. సమాజంలో మార్పు కోసం నిస్వార్థంగా పని చేస్తున్న ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడితే జనసైనికులు, ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి చేసే ఇటువంటి వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు జనసేన చేసిన ప్రయత్నాలకు అనుమతులు నిరాకరించడంపై కృష్ణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించడం ఎవరి వల్లా కాదని, ఈ ఆంక్షలు ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ కేవలం ఒక రాష్ట్రానికి పరిమితమైన నాయకుడు కాదని, దేశవ్యాప్తంగా యువతలో, ప్రజల్లో విశేష ఆదరణ పొందిన లీడర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ రాష్ట్రంలోనైనా రాజకీయ కార్యక్రమాలు నిర్వహించుకునే హక్కు అందరికీ ఉంటుందని, దేశంలో తిరగడానికి పాస్‌పోర్ట్ అవసరం లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే కొందరు రాజకీయ నాయకులు భయపడుతున్నారని, అందుకే జనసేన కార్యకలాపాలను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

# ముదివర్తిపాలెంలో డాన్స్ ప్రోగ్రాంలో ఉద్రిక్తత

- **అర్ధరాత్రి ఏట్లో రక్తం ఏరులై పారింది. పోతురాజు స్వామి తిరుణాల ఉత్సవాల పేరిట గ్రామంలో ఏర్పాటు చేసిన డ్యాన్స్ ప్రోగ్రాం తీవ్ర వివాదానికి దారితీసింది.**

**ఇందుకూరుపేట,జూన్-3,(మనసులో మాట):**





నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెంలో పోతురాజు స్వామి తిరునాళ్ల కార్యక్రమం జరుగుతుండగా.. అక్కడ నిర్వహించిన డాన్స్ ఈవెంట్ కార్యక్రమంలో కుడితిపాలెం గ్రామానికి చెందిన నాగూర్ బాషా, షఫీ అనే ఇద్దరు యువకులపై గుర్తుతెలియని దుండగులు ఒక్కసారిగా బీర్ బాటిళ్లతో దాడికి తెగబడ్డారు. బాటిళ్లతో పొడవడంతో బాధితులకు తీవ్ర రక్తస్రావమైంది. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. గతంలో డీజే సౌండ్ సిస్టమ్‌కే అనుమతులు లేవని చెప్పిన అధికారులు.. ఇప్పుడు వరుసగా మూడు రోజుల పాటు ఇలాంటి రికార్డింగ్ డాన్స్ ప్రోగ్రాంలకు పర్మిషన్లు ఎలా ఇచ్చారంటూ ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దారుణాలు జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటికి మొన్న దేవిస్పేట గ్రామంలో జరిగిన డాన్స్ ప్రోగ్రాం ఘర్షణలు మరువకముందే.. ఇప్పుడు ముదివర్తిపాలెంలో మరో పెద్ద ఘటన చోటుచేసుకోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో పాటు స్పెషల్ ఫోర్స్ బలగాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. క్లూస్ టీమ్ అక్కడ లభ్యమైన ఆధారాలను సేకరిస్తోంది. నిందితులు ఎవరు? ఏ ఊరి నుంచి వచ్చారు? పాత కక్షల వల్ల ఈ దాడి జరిగిందా? లేక డాన్స్ ప్రోగ్రాం దగ్గర జరిగిన గొడవ కారణమా? అనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు.

# ఒక రైతు కష్టం మరో రైతు బిడ్డకే తెలుసు

**కావలి అభివృద్ధి ప్రదాత రైతు బాంధవుడు శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి**

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 03:**



ఒక రైతు కష్టం మరొక రైతు బిడ్డకే తెలుసని కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఆశీస్సులతో ఆనందంలో రైతులు గతంలో రెండో పంటకు నీరు కావాలంటే యుద్ధాలు చేయాల్సిందే నేడు నేరుగా రెండో పంటకు నీరు అందిస్తున్న దృశ్యం రైతుకు గిట్టుబాటు ధర లేకపోతే అసెంబ్లీలో ప్రస్తావించి 17వేల రూపాయలు ఉన్న వడ్లు రేటు 24 వేల రూపాయలు పలుకుతుందంటే అది కూటమి ప్రభుత్వం శాసనసభ్యులు గారి పనితనం అటు డియర్ ఛానల్ డిఎం ఛానల్ కావలి కాలువ మరమ్మతులు తొందరలో కొండేపి డ్రైన్ పనులు ప్రారంభం ఆనందోత్సవాలతో రైతులు జై తెలుగుదేశం జై శ్రీ కావ్య కృష్ణారెడ్డి మరో ఒక్కరోజులో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా అభివృద్ధి ప్రదాతకు జేజేలు పలికారు.

# దళిత రైతుల దారి సమస్యకు పరిష్కారం

- **అఖిల భారత మాల సంఘాల జేఏసి కృషితో ఏర్పాటైన వ్యవసాయ మార్గం**

**పీలేరు జూన్ 3 మనసులో మాట:**



అన్నమయ్య జిల్లా రొంపిచర్ల మండలం బండకిందపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన దళిత రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్య పరిష్కారం కోసం పలుమార్లు రెవెన్యూ అధికారులను ఆశ్రయించినప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదు.దీంతో బాధిత రైతులు అఖిల భారత మాల సంఘాల జేఏసీ నాయకులను సంప్రదించారు.రైతుల సమస్యను గుర్తించిన జేఏసీ నాయకులు స్థానిక తహసీల్దార్ కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సంబంధిత రైతులతో చర్చించి అవసరమైన అనుమతులు ఇప్పించి దారి ఏర్పాటుకు సహకరించారు.దీంతో సోమవారం జేసీబీ సహాయంతో దళిత రైతుల వ్యవసాయ భూములకు వెళ్లేందుకు కొత్త దారిని ఏర్పాటు చేశారు. దారి సమస్య పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత మాల సంఘాల జేఏసీ రాయలసీమ అధ్యక్షుడు గుర్రం నారాయణ, పీలేరు మండల సీనియర్ నాయకులు రామచంద్ర, రెడ్డప్ప, తిరుపతి జిల్లా అధ్యక్షుడు మరియు చంద్రగిరి ఏఎంసీ డైరెక్టర్ గుంతాటి మురళి, యర్రయ్యతో పాటు పలువురు దళిత రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతుల సమస్య పరిష్కారానికి సహకరించిన తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు అఖిల భారత మాల సంఘాల జేఏసీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల హక్కుల పరిరక్షణకు తమ పోరాటం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నెముక.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

- **ఇనుకుర్తిలో టీడీపీ యూనిట్ సమావేశం.**

**వెంకటాచలం /పొదలకూరు (మనసులో మాట) జూన్ 3:**



తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాల సమన్వయం, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు టీడీపీ ఇనుకుర్తి యూనిట్ ఇంచార్జ్ అక్కెం సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇనుకుర్తిలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన టీడీపీ యూనిట్ సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్లు , గ్రామ అధ్యక్షులు, నీటి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో మరిపల్లి, ఇనుకుర్తి, ముదిగేడు, దేగపూడి గ్రామాలకు చెందిన బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్థానిక సమస్యలు, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అక్కెం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి బుధవారం యూనిట్ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎల్ఏలు, గ్రామ నాయకులు, కార్యకర్తలతో నేరుగా సమావేశమై సమస్యలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యమన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి వాటిని పార్టీ అధిష్టానానికి నివేదించడం జరుగుతుందని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి వచ్చిన సూచనలు, సమస్యల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. పార్టీ విజయానికి కార్యకర్తల కృషి ఎంతో కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అక్కెం సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత చురుకుగా పార్టీ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో యూనిట్ పరిధిలోని టీడీపీ నాయకులు వెంపులూరు రామకృష్ణ గౌడ్, వెంపులూరు బాలకృష్ణగౌడ్, వాకా శ్రీనివాసులు, గోపాల్, భాస్కర్ నాయుడు, గంట మల్లికార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నమ్మి ఓట్లు వేసి నందుకు నట్టేట ముంచిన ప్రభుత్వం

- **"ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు- పూజిత"**

**వెంకటాచలం (మనసులో మాట) జూన్ 3 :**



చంద్రబాబు హామీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను టిడిపి ప్రభుత్వం పూర్తిగా వంచించి, నట్టేట ముంచిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తెలిపారు. వెంకటాచలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సర్వేపల్లి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను,బుక్ లేట్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత రెండేళ్లుగా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను, వెన్నుపోటు రాజకీయాలను మాటల్లో చెబితే చాలదని, వాటన్నింటినీ ప్రజల ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ పుస్తకాన్ని రూపకల్పన చేసామన్నారు. ఈ పుస్తకంలో 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన తాజా హామీలు, వాటి ఉల్లంఘనలు , ప్రజలకు చేసిన వెన్నుపోటు అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచామని తెలిపారు .సాధారణంగా ఏ ముఖ్యమంత్రి అయినా వంద హామీలు ఇస్తే అందులో కనీసం 20 శాతం (20 హామీలైనా) నెరవేర్చడానికి ప్రయత్నిస్తారు, కానీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం కనీసం ఒక్క శాతం కూడా హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మహిళలకు పంగనామాలు పెడుతూ.. 'స్త్రీ శక్తి', గ్యాస్ సిలిండర్లు, 'దీపం' పథకం, పెన్షన్లు, తల్లికి వందనం అంటూ ఎన్నో రకాల అబద్ధపు హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక నేడు మహిళలు, నిరుద్యోగుల పరిస్థితి, దయనీయంగా మారిందన్నారు.రాష్ట్రంలో ఒకపక్క మహిళలు, మరోపక్క రైతులు ఏడుస్తున్నారు..కనీసం రైతులకు యూరియా కూడా దొరికే పరిస్థితి లేదన్నారు. రైతులు బ్లాక్ మార్కెట్ లో యూరియా కొనుగోలు చేసి పంటలు పండించుకునే దుస్థితి కూటమి ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు.చంద్రబాబు ప్రభుత్వం రైతులను నిరుద్యోగులను, యువతను ఘోరంగా వంచించిందన్నారు .మెగా డిఎస్సీ పేరుతో రకరకాల జీవోలను (GOs) విడుదల చేసిన తీరు చూస్తుంటే, చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి,ఒక జీవో ఇవ్వడం, దాన్ని దాచడానికి ప్రయత్నించడం, మళ్లీ మరో జీవో తేవడం చూస్తుంటే నవ్వొస్తోందన్నారు . కూటమి ప్రభుత్వం కేవలం తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికే ప్రయత్నిస్తోందే తప్ప, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలంటూ, మహిళలకు అధ్యాపక ఉద్యోగాలంటూ నమ్మించి నిరాశకు గురిచేశారని తెలిపారు.చంద్రబాబు ప్రభుత్వం రకరకాల మోసాలు చేస్తూ, రోజు కల్లబొల్లి కబుర్లు చెబుతోందే తప్ప ,ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదన్నారు.జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సచివాల వ్యవస్థ తీసుకువచ్చి, ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారని తెలిపారు.రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు పుష్కలంగా పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు అందజేశారన్నారు. ప్రజలకు పని చేసే నాయకుడు ఎవరో మాటలు చెప్పే, నాయకుడు ఎవరు అర్థం అయిపోయిందన్నారు.చంద్రబాబు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదన్నారు.చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీల బాండ్ పేపర్లు, కాగితాలు కేవలం చలిమంటలు వేసుకోవడానికి తప్ప దేనికీ పనికిరావని ప్రజలకు అర్థమైందన్నారు. ప్రజలకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుందామన్నా, అటు అధికారులు, ఇటు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసన వ్యక్తం అవుతుందన్నారు. జూన్ 4వ తేదీన ప్రతి మండలంలో "వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు" నిరసన కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టామని తెలిపారు.

# పంజం వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరుముట్ల



**రైల్వే కోడూరు, జూన్ 3 మనసులో మాట:**

వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు పంజం వేణుగోపాల్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించడంతో శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని మాజీ శాసనసభ్యుడు కొరముట్ల శ్రీనివాసులు పరామర్శించారు. బుధవారం మధ్యాహ్నం వేణుగోపాల్ రెడ్డి స్వగృహానికి వెళ్లిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొరముట్ల శ్రీనివాసులు బాధిత కుటుంబ సభ్యులను కలుసుకుని ఓదార్చారు. మాతృవియోగంతో తీవ్ర దుఃఖంలో ఉన్న వేణుగోపాల్ రెడ్డిని ఓదార్చి, వారి మాతృమూర్తి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ముఖ్య నేత రాకతో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు కూడా ఈ పరామర్శ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొరముట్లతో పాటు ఎంపీటీసీ బండారు మల్లికార్జున, సూరి తదితరులు వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి తమ సంతాపాన్ని ప్రకటించి ధైర్యం చెప్పారు.

# బహుజన యూత్ ఫోర్స్ జిల్లా కన్వీనర్ గా మాపాక్షి ఆనందమూర్తి.



**పలమనేరు జూన్ 3 ( మనసులో మాట):**

బహుజన సమాజ్ పార్టీ అనుబంధంలో భాగమైన బహుజన యూత్ ఫోర్స్ ( బి వై ఎఫ్ ) జిల్లా కన్వీనర్ గా పలమనేరు మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన మాపాక్షి ఆనందమూర్తిని నియమించినట్టు జిల్లా అధ్యక్షులు పి.సురేంద్రబాబు, జిల్లా ఇంచార్జ్ శివాడి గోవిందయ్య లు తెలిపారు. బుధవారం 362026 న పలమనేరు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన అసెంబ్లీ కమిటీ సమావేశం సందర్భంగా బి.వై.ఎఫ్ జిల్లా కన్వినర్ ని ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే జూన్ 10 వ తారీకున తిరుపతి లో జరుగు జోనల్ స్థాయి సమావేశానికి పూర్తి స్థాయి అసెంబ్లీ కమిటీ హాజరు కావాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఇంచార్జ్ కత్తి శ్రీనివాసులు, దత్తం పీతాంబరం, బి ,దిలీప్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ కాలువలో చిక్కుకున్న జింక..



- **ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించిన స్థానికులు**

**తొట్టంబేడు (శ్రీకాళహస్తి) జూన్ 03 (మనసులో మాట ):**

తొట్టంబేడు మండలం లక్ష్మీపురం సమీపంలోని తెలుగుగంగా కాలువలో ఓ జింక చిక్కుకుని కొట్టుకుపోతూ కనిపించడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం కాలువలో నీటి ప్రవాహానికి ఎదురీదుతూ బయటపడేందుకు జింక తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, కాలువ గట్టులు ఎత్తుగా ఉండటంతో ఒడ్డుకు చేరుకోలేక ఇబ్బందులు పడింది.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని జింకను సురక్షితంగా రక్షించేందుకు చర్యలు చేపట్టారు.అటవీ ప్రాంతాల నుంచి ఆహారం లేదా నీటి కోసం బయటకు వచ్చే వన్యప్రాణులు అప్పుడప్పుడు ఇటువంటి కాలువల్లో చిక్కుకునే ఘటనలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. జింకకు ఎలాంటి హాని కలగకుండా రక్షించి తిరిగి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. స్థానికులు సకాలంలో స్పందించి అధికారులకు సమాచారం అందించడంతో జింకను కాపాడేందుకు అవకాశం లభించిందని అధికారులు పేర్కొన్నారు.

## వైసీపీ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

- **అలిపిరి వద్ద ఉద్రిక్తత**

**తిరుపతి బ్యూరో జూన్ 3 మనసులో మాట :**

నిత్యం శ్రీవారి భక్తులతో కలకడలాడుతూ, హరి కీర్తనలతో ఉర్రుతులూగించే అలిపిరి వద్ద బుధవారం ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. చిరు వ్యాపారులకు మద్దతుగా వైసీపీ ర్యాలీకి పిలుపునివ్వడంతో ఈ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. వివరాల్లోకెళితే... అలిపిరి ఎస్ వి జూపార్క్ మార్గంలో చిరు వ్యాపారుల అక్కడక్కడ తోపుడు బండ్లు పై టిపన్లు, జ్యూస్లు, తదితర విక్రయాలు చేసేవారు. వారం రోజుల క్రితం కార్పొరేషన్ అధికారులు వాటన్నిటిని తొలగించారు. బాధితులకు మద్దతుగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ తిరుపతి సమన్వయకర్త భుమన అభినయ రెడ్డితో వందలాదిమంది వైఎస్ఆర్సిపి శ్రేణులు బుధవారం నిరసన ర్యాలీకి పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు తిరుపతి ప్రాంతంలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని ఎలాంటి నిరసనలు ర్యాలీలు ధర్నాలు చేయరాదని హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం ఉదయం 9 గంటలకు కపిల్ తీర్థం వద్దకు చేరుకున్న భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ శ్రేణులు తోపుడు బండ్లు తోసుకుంటూ అలిపిరి మార్గం వైపు నిరసన ర్యాలీ నిర్వహించారు. మరోవైపు అదే ప్రాంతంలో పోలీసులు భారీ ఎత్తున మొహరించి, బ్యానర్లు ఫ్లెక్సీలతో పోలీస్ శాఖ అమ్ముల్లో ఉన్నదని ప్రచారం నిర్వహించారు. అయినా వైసీపీ శ్రేణులు ముందుకు వెళ్లడంతో శ్రీనివాస లింకు బస్టాండ్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపడుతున్నామని, సహకరించాలని పోలీసులను వైసిపి నాయకులు కోరారు. అలిపిరి వద్దకు ఎట్టి పరిస్థితుల్లో పంపించే ప్రసక్తే లేదని పోలీసులు భీష్మించడంతో, పోలీసులు వైసీపీ శ్రేణులు మధ్య తోపులాటలు జరిగాయి. దింతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు బలవంత నాయకులను అదుపులోకి తీసుకొని, బస్సులు ఇతరత్రా వాహనాలు ద్వారా స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికతపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారులు కూటమి నాయకుల ఒత్తిడితో, తమ అనుకూలలకు షాపులు కేటాయించాలని ఉద్దేశంతో ఇప్పటివరకు వ్యాపారాలు చేసుకుంటున్న వారిని తొలగించడం బాధాకరమన్నారు. బాధితులకు న్యాయం చేయాలని నిరసన రాని చేపిన తాముపై పోలీసులు విడ్డూరమని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సురేష్, మల్లం రవిచంద్ర రెడ్డి, ఇమ్రాన్ భాష, గీత, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సాయం

**రైల్వే కోడూరు, జూన్ 3 మనసులో మాట:**



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని ఉర్లగడ్డ పోడు పంచాయతీ గజ్జల వారి పల్లి గ్రామంలో మానవత్వం పరిమళించింది. కాలేయ వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఓ పేద యువకుడిని ఆదుకునేందుకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ముందుకు వచ్చి ఉదారత చాటుకుంది. గ్రామానికి చెందిన యామల లోకేష్ అనే యువకుడు ఇటీవల కామెర్ల వ్యాధి బారిన పడ్డాడు. తిరుపతిలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్రమంలో అతడి కాలేయం పూర్తిగా దెబ్బతిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని మరో వైద్యశాలకు తరలించగా, కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని, అందుకు సుమారు 60 లక్షల రూపాయల వరకు వ్యయం అవుతుందని వైద్యులు స్పష్టం చేశారు. అంతటి భారీ మొత్తాన్ని భరించే లేక లోకేష్ తల్లి దండ్రులు వెంకటరమణ, భవానీలు తీవ్ర ఆవేదనతో, దాతల సాయం కోసం ఎదురుచూడసాగారు. ఈ గడ్డు పరిస్థితిని తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్, కూడ చైర్మన్, ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి తక్షణమే స్పందించారు. బుధవారం వారి స్వగృహంలో రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి చేతుల మీదుగా బాధితుడి తల్లి దండ్రులకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఒక పేద కుటుంబం వైద్య ఖర్చుల కోసం దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు ఫౌండేషన్ ఇంత వేగంగా స్పందించడం నిజంగా అభినందనీయం. చెక్కు అందజేసిన అనంతరం ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ, ఇంత చిన్న వయసులోనే లోకేష్‌కు ఇటువంటి క్లిష్టమైన ఆరోగ్య సమస్య రావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆ యువకుడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫౌండేషన్ తరపున అందించిన ఈ సాయంతో పాటు, అవసరమైతే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందేలా తమ వంతు కృషి చేస్తామని బాధితుడి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ప్రజాసేవే పరమావధిగా నిరంతరం ప్రజల కొరకు శ్రమిస్తున్న ఈ ఫౌండేషన్, ఆపదలో ఉన్న కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. తమ కష్టాన్ని గుర్తించి, సకాలంలో స్పందించి ఆర్థిక భరోసా కల్పించినందుకు గాను బాధితుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ముక్తకంఠంతో ప్రశంసించారు.

## ప్రమాదాల బాటలో కంపెనీ బస్సులు! లోపం ఎక్కడ?

- **కార్మికుల భద్రత ప్రశ్నార్థకం.. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**
- **రవాణా శాఖ అధికారులు కంపెనీ బస్సులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా?లేదా?**

**సూళ్లూరుపేట జూన్ 3 (మనసులో మాట)**



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలకు కార్మికులను తరలించే బస్సుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కాలంలో కంపెనీ బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతుండటంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రతిరోజూ వేలాది మంది కార్మికులు వివిధ పరిశ్రమలకు వెళ్లేందుకు కంపెనీ బస్సులపైనే ఆధారపడుతున్నారు.

అయితే కొన్ని బస్సులు సరైన పరిశీలన, నిర్వహణ, లేకుండా రోడ్లపై తిరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తరచూ టైర్లు పేలిపోవడం, బ్రేక్‌డౌన్ కావడం, సాంకేతిక లోపాలతో మార్గమధ్యంలో నిలిచిపోవడం వంటి ఘటనలు జరుగుతుండటంతో కార్మికుల ప్రాణ భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన కార్మికుడు సాయంత్రం క్షేమంగా ఇంటికి చేరుతాడా లేదా అనే అనుమానం,భయం కుటుంబ సభ్యులను వెంటాడుతోంది. కొన్ని బస్సులు ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటిస్తున్నాయా లేదా అనే సందేహాలు కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా బస్సులను నడిపే డ్రైవర్ల అనుభవం, డ్రైవింగ్ నైపుణ్యం, విధి నిర్వహణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉదయం కార్మికులను కంపెనీల వద్ద దించి, సాయంత్రం మళ్లీ వారిని తీసుకెళ్లే క్రమంలో సమయాభావం కారణంగా నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతోందని కొందరు కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల జరిగిన కొన్ని ప్రమాదాలు పెద్ద ప్రాణనష్టాన్ని తప్పించుకున్నప్పటికీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎప్పుడైనా భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖ అధికారులు కంపెనీ బస్సులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, టైర్ల పరిస్థితి, బ్రేక్ వ్యవస్థ, డ్రైవర్ల అర్హతలను పరిశీలిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రస్తుతం కార్మిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఒక కార్మికుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అందువల్ల అధికారులు తక్షణమే స్పందించి కంపెనీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు పాటించని బస్సులను రోడ్లపైకి అనుమతించకూడదని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల ప్రాణ భద్రత విషయంలో కంపెనీ యాజమాన్యాలు, బస్సు యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు కలిగిన వాహనాలను మాత్రమే వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు.

# డీకే శివకుమార్‌కు మన్సూర్ అలీ ఖాన్ శుభాకాంక్షలు

**రైల్వే కోడూరు, జూన్ 3 మనసులో మాట:**



కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డీకే శివకుమార్‌కు అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన సీఎం డీకే శివకుమార్ నాయకత్వంలో కర్ణాటక రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, ప్రగతి పథంలో దూసుకుపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా శివకుమార్ చేపట్టిన కొత్త బాధ్యతలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో ఆయనకు అంతా మంచి జరగాలని మన్సూర్ అలీ ఖాన్ పేర్కొన్నారు.

# ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన డిపో కమిటీకి ఘన సన్మానం




**శ్రీకాళహస్తి జూన్ 03 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన డిపో కమిటీ పరిచయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్, యూనియన్ గౌరవ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు నూతన కమిటీ సభ్యులతో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన పసుపులేటి శ్రీనివాస్ కుమార్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మురుగమ్మ, జి.ఆర్. చంద్ర, వి. మస్తాన్, కే.సి. రెడ్డి, పి. నరహులు, టి.యల్. మూర్తి రెడ్డి, పురుషోత్తం ఆచారి, పి.యస్. ప్రసాద్, మాధవాచారి, పి.ఆర్. బాబు, ఎస్.ఆర్. కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో సామూహిక శ్రీమంతాలు

**గూడూరు /చిల్లకూరు( మనసులో మాట )జూన్ 3:**



నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం కడివేడు పంచాయతీ పరిధిలోని నిధులు రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో నమోదైన ఇద్దరు మహిళలు గర్భవతులై ఉన్నందున వారిని గుర్తించి వారికి ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడీ కేంద్రం సిబ్బంది గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఇద్దరు మహిళలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. గర్భవతులైన ఇద్దరు మహిళలకు చీరలు పసుపు కుంకుమ గాజులు తో వారికి శ్రీమంతం నిర్వహించారు. అనంతరం వేసవిలో వడగాల్పులు తగలకుండా వారికి ఉపశమనం కలిగించే నిమిత్తం హోమియో మందులను కూడా కాలనీవాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడి సిబ్బంది గర్భవతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మదర్ మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలకు గోల్డ్ మెడల్




**పలమనేరు జూన్ 3( మనసులో మాట):**

పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టిన పర్యావరణ కాలుష్య నివారణ కార్యక్రమాలపై హైదరాబాదులోని రీసెర్చ్ హేఈగలుట్స్ ఫౌండేషన్ అనే సంస్థ కళాశాలకు గోల్డ్ మెడల్ ను బహుకరించినట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు తెలిపారు. కళాశాల ఆవరణలో క్లలా అండ్ గ్రీవ కార్యక్రమాలను వ్యర్థ పదార్థాలను తిరిగి ఉపయోగించడం కాలుష్య నివారణ కార్యక్రమాలను చేపట్టడంలో సమర్థత చూపినందుకు హైదరాబాదు సంస్థ వీరు కళాశాలకు ఈ మెడలను బహుకరించినట్లు ఈనెల 1వ తేదీ హైదరాబాదులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, స్వీకరించినట్లు రవీంద్రబాబు తెలిపారు. ప్రిన్సిపల్ అవార్డును ఎన్ జి ఎస్ పి ఓ అధ్యాపకులు, విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబుతో పాటు చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి అభినందించారు.

# పేదలకు సేవ చేయడమే సి.ఆర్. ఫౌండేషన్ లక్ష్యం

- చావా వాసుదేవ రావు దాతృత్వం అభినందనీయం.
- సి.ఆర్ . ఫౌండేషన్ కు ఎకరా వితరణ.
- .సి.ఆర్.ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ, అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు



**గూడూరు ( మనసులో మాట ) జూన్ 03:**

చిల్లకూరు మండల పరిధిలోని పారిచేర్ల వారి పాలెంలో ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవ రావు కి చెందిన ఎకరా భూమిని బుధవారం గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సి.ఆర్ ఫౌండేషన్ కు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా సి.ఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పైగా ప్రారంభించబడిన సి ఆర్ ఫౌండేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలియజేశారు. హైదరాబాదులో ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్ దేశంలోనే అత్యంత పేరు ప్రతిష్టలు సంపాదించి 150 మంది సీనియర్ సిటిజనులకు నిర్ణయంగా ఉందన్నారు. సి ఆర్ ఫౌండేషన్ తరపున ఒక మహిళ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మరియు సిఆర్ పాలి క్లినిక్ , ఎన్ ఆర్ ఆర్ రీసెర్చ్ సెంటర్, విశాలమైన గ్రంథాలయం, తదుపరి కార్యకలాపాలు విజయవంతంగా నడుస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గుంటూరులో నాలుగు ఎకరాల్లో విస్తీర్ణంలో సి ఆర్ ఫౌండేషన్ పేరుతో ఓల్డ్ ఏజ్ హోమ్, ఆర్ఫన్స్ చిల్రన్ హోం నిర్మించబోతున్నట్లు తెలిపారు. కడపలో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హోమ్ నీ వచ్చే నెల నుంచి ప్రారంభించడం జరుగుతోంది. ఈ సందర్భంగా గూడూరులో చావా వాసుదేవరావు దాతృత్వంలో, వాళ్ల సతీమణి, కుమారుడు చావాహర్షవర్ధన్ పేరుతో సి ఆర్ ఫౌండేషన్ కనుబొందంగా ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కే.నారాయణ , ముప్పాళ్ళ నాగేశ్వరరావు వాసుదేవరావు వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు , బి కే ఎం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్, చావా వాసుదేవ రావు కుమారుడు చావా హర్షవర్ధన్, అమరావతి హాస్పిటల్ అధినేతలు డాక్టర్ రమణయ్య, డాక్టర్ నిర్మల , సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్, నగర కన్వీనర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారైడ్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే...

**తిరుపతి బ్యూరో జూన్ 3 మనసులో మాట :**

ఆన్లైన్ టాక్సీ బుకింగ్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన రుద్రా రైడ్ యాప్ ను తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యోధర్స్ కు మరింత వేగవంతంగా సేవలు అందించేందుకు ఈ నూతన యాప్ను జిల్లా వాసులు రూపొందించడం అభినందనీయమన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుద్ర రైడ్ సీఈవో తోట హిమశ్రీ, ఎండి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న ఆన్లైన్ టాక్సీ బుకింగ్ యాప్ల కంటే మరింత వేగవంతంగా రుద్రా రైడ్ పనిచేస్తుందన్నారు. కారు, ఆటో, స్కూటర్ వినియోగదారులకు ఏది అవసరమైతే దానిని బుక్ చేసుకొని తక్కువ రేటుతో క్షేమంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. తమ యాప్ ద్వారా




వాహనాన్ని బుక్ చేసుకున్న వారికి పైలెట్ తో పాటు యూజర్స్ కూడా భద్రతను కల్పిస్తున్నామన్నారు. కేవలం 39 రూపాయలకే పైలెట్ తమ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని సబ్స్క్రైబ్ అవ్వొచ్చని తెలిపారు. మహిళ ప్రయాణికుల సౌకర్యార్థం తమ యాప్ ద్వారా మహిళ పైలెట్లు కూడా అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ప్రముఖ సినీనట్టుడు ఆర్ జె సూర్య ఈ యాప్ ప్రమోషన్ కు తమకు ఎంతో సహకరించాలని ఈ సందర్భంగా ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్లో తన యాప్ను సబ్స్క్రైబ్ చేసుకోవచ్చని, ప్రారంభం సందర్భంగా తిరుపతి సిటీ వరకు మాత్రమే ప్రస్తుతం ఈ యాప్ అందుబాటులో ఉందని, త్వరలో దీనిని విస్తృత పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ సాయి కళాధరచారి, ఆ సంస్థ ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# కర్ణాటక నూతన సీఎం డీకే శివకుమార్కు ఫయాజ్ శుభాకాంక్షలు



నెల్లూరు /గూడూరు( మనసులో మాట ) జూన్ 03: కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డీకే శివకుమార్కు తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు షేక్ నాయకుల ఫయాజ్ బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. కర్ణాటక ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు అంకితభావంతో నిరంతరం ప్రజల మధ్య పనిచేస్తూ వచ్చిన ఆయన నాయకత్వం దేశ రాజకీయాల్లోనే ప్రత్యేకమైనదని కొనియాడారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ప్రజల అపార విశ్వాసాన్ని సంపాదించి, పార్టీ పట్ల తిరుగులేని నిబద్ధతతో, నిరంతరం కష్టపడే డైనమిక్ లీడర్గా ఎదిగిన ఈ ప్రస్థానం నేటి యువతకు ఎంతో ఆదర్శంగా నిలుస్తోందని ఫయాజ్ పేర్కొన్నారు. ధైర్యం, సహనం, పట్టుదల, నిరంతర ప్రజాసేవ అనే ఉన్నత విలువలకు డీకే శివకుమార్ రాజకీయ జీవితం నిదర్శనమని, నూతన ముఖ్యమంత్రి పరిపాలనలో కర్ణాటక అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోగలదనే ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం, రైతుల పురోగతి, యువతకు ఉపాధి కల్పన, లౌకిక విలువల పరిరక్షణలో డీకే శివకుమార్ నాయకత్వం సరికొత్త చరిత్ర సష్టించాలని, ప్రపంచం మొత్తం ఈ పరిపాలన దక్షత వైపు చూసేలా అడుగులు పడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు షేక్ నాయకుల ఫయాజ్ ప్రకటించారు.

# పులికాట్ మత్స్యకారుల సమస్య పరిష్కారానికి కేంద్రం చర్యలు

- **ఎంపీ గురుమూర్తి ప్రస్తావనకు కేంద్ర మత్స్యశాఖా మంత్రి సానుకూల స్పందన**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 3**

పులికాట్ సరస్సులో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మత్స్యకారుల మధ్య తరచూ తలెత్తుతున్న అంతరాష్ట్ర సరిహద్దు వివాదాల పరిష్కారం కోసం తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి పార్లమెంట్ వేదికగా చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గత పార్లమెంట్ సమావేశాల్లో లోక్‌సభలో రూల్ 377 కింద ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ గురుమూర్తికి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధికారికంగా సమాధానం ఇచ్చారు. పులికాట్ సరస్సు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మత్స్యకార కుటుంబాలు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, అయితే ప్రతి ఏడాది వేసవి కాలంలో నీటి మట్టం తగ్గిపోవడం, సముద్ర ముఖద్వారాలు పూడిపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు ఒకే ప్రాంతంలో చేపల వేటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించినట్లు మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు. ఈ పరిస్థితుల కారణంగానే రెండు రాష్ట్రాల మత్స్యకారుల మధ్య తరచూ సరిహద్దు వివాదాలు, ఘర్షణలు జరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం రాయదొరువు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టినట్లు వెల్లడించారు. రూ.133.11



కోట్ల అంచనా వ్యయంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖతో పాటు పోర్టులు, షిప్పింగ్ మరియు జల మార్గాల శాఖల నుంచి అవసరమైన అన్ని అనుమతులు లభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సముద్ర జలాల ప్రవాహం మెరుగుపడి సరస్సు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు దోహదపడటంతో పాటు చేపల ఉత్పత్తి పెరుగుతుందని, దాదాపు 20 వేల మత్స్యకార కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర మంత్రి వివరించారు. అదేవిధంగా ప్రస్తుతం మత్స్యకారుల మధ్య తలెత్తుతున్న వివాదాలను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల అధికారులతో కూడిన సంయుక్త పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల జిల్లా స్థాయి అధికారులతో జాయింట్ మానిటరింగ్ కమిటీ పనిచేస్తోందని, ఈ ఏడాది ప్రారంభంలో నిర్వహించిన శాంతి సమావేశాలు మరియు సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలనల అనంతరం రెండు రాష్ట్రాలు సమన్వయంతో గస్తీ చర్యలను మరింత ముమ్మరం చేశాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల జల పరిధిలోకి అక్రమంగా ప్రవేశించే పడవల పై కఠిన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఇటీవల మే 7వ తారీఖున నిర్వహించిన ప్రాంతీయ మత్స్య వనరుల నిర్వహణ మండలి సమావేశంలో కూడా పులికాట్ సమస్యపై కేంద్ర ప్రభుత్వం సమీక్ష నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. తీర ప్రాంత రాష్ట్రాలు తమ సముద్ర మత్స్య వేట నియంత్రణ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, రాష్ట్రాల మధ్య సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ పులికాట్ సరస్సు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన అత్యంత కీలకమైన సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల భద్రత, ఉపాధి పరిరక్షణతో పాటు వారి మధ్య నెలకొంటున్న వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సమన్వయం చేస్తూ కృషి కొనసాగిస్తానని తెలిపారు.తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన సమస్యలను కేంద్ర స్థాయిలో బలంగా వినిపిస్తూ వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, పులికాట్ మత్స్యకారుల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు తన ప్రయత్నాలు కొనసాగుతాయని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.

# సెల్ టవర్ ఏర్పాటును అడ్డుకున్న మహిళలు




**తిరుపతి బ్యూరో జూన్ 3 మనసులో మాట :**

నివాసాల మధ్య ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను స్థానిక మహిళలు బుధవారం అడ్డుకున్నారు. తిరుపతి సంజయ్ గాంధీ కాలనీ లోని చంద్రశేఖర్ రెడ్డి కాలనీ వద్ద ఓ ఇంటి ఐదవ అంతస్తు పై హచ్చు కంపెనీకి చెందిన సెల్ టవర్ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రతినిధులు స్థానికంగా ఉన్న ఇంటి యాజమాన్యం సంప్రదించి, అధిక మొత్తంలో డబ్బు ఆశ చూపి ఐదవ అంతస్తు పై టవర్ ఏర్పాటుకు 6 నెలల క్రితమే పూనుకున్నారు. స్థానికులు దాన్ని ప్రతిఘటించడంతో వెనక్కు తగ్గారు. కానీ కార్పొరేషన్ అధికారులు, పోలీసులు అండతో మంగళవారం రాత్రి సెల్ టవర్ ఏర్పాటు చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక మహిళలు బుధవారం ఉదయం పెద్ద ఎత్తున కొడుకు చేరుకొని సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ చుట్టూ నివాసాలు ఉంటున్న ప్రాంతంలో సెల్ టవర్ ఏర్పాటు చేయటం వల్ల స్థానికులకు ఇబ్బందులు తప్పవని, మహిళలు సైతం అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని అనేకసార్లు జిల్లా అధికారులకి కార్పొరేషన్ అధికారులకు తెలియజేసిన, రాత్రికి రాత్రి సెల్ టవర్ ని ఏర్పాటు చేయాలనుకోవడం సాధ్యనీయమన్నారు. సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు శాంతి, కే. లక్ష్మి, అంకమ్మ, రాజ్యలక్ష్మి, రమణమ్మ, రమాదేవి, రమణ, దేవకి తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట

## పలమనేరు బేకరీలో ని మిక్చర్ లో పురుగు

**పలమనేరు జూన్ 3 ( మనసులో మాట):**




పలమనేరు పట్టణంలోని జవిలి వీధిలో ఉన్న ఓ బేకరీలో ఒక వ్యక్తి మిక్చర్ కొనుక్కోవడం జరిగింది. ఆ మిక్చర్ ను ఇంటికి వెళ్లి ప్లేట్లో వేసి చూడగా ఆ మిక్చర్ లో పురుగు కనిపించడంతో విక్రయదారుడు అవాక్కయ్యాడు. ఈ విషయంపై మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాబు రెడ్డినాయక్ ను వివరణ కోరగా... బేకరీ షాపుకు వెళ్లి పరిశీలించడం జరిగింది. బేకరీలో ఇలాంటి సంఘటనలు మరలా జరిగితే సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని తెలిపారు. అనంతరం ఆ బేకరీ షాపుకు పెనాల్టీ 3వేలు వేయడం జరిగిందని మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ బాబు రెడ్డి నాయక్ తెలిపారు.

## సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముత్తుకూరు జూన్ 3.(మనసులో మాట)**



టిడిపి సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ముత్తుకూరు అన్న క్యాంటీన్ వద్ద ఘనంగా నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడం కాకుండా, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమాలను చురుగ్గా పాల్గొనడం అలాగే గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆయన పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం అన్న క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు ఈపూరు మున్రెడ్డి, ముత్యం గౌడ్, యాదగిరి, బోలిగర్ల శ్రీనివాసులు, రొయ్యల భాస్కర్ తదితరులు.

## ఎర్పేడు మండలంలో టీడీపీ యూనిట్ సమావేశం



**ఏర్పేడు జూన్ 03 (మనసులో మాట) :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఎర్పేడు మండలం 9వ క్లస్టర్, 44వ యూనిట్ పరిధిలో బుధవారం యూనిట్ సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు పిలుపు మేరకు జరిగిన ఈ సమావేశంలో బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు. సమావేశంలో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమస్యలు, ప్రజా అవసరాలు, పార్టీ బలోపేతంపై చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గురువారెడ్డి హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో గాలి కృష్ణవేణి, గుణ యాదవ్, కేకే రమణ, బూత్ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నీటి సంఘాల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని యూనిట్ ఇన్చార్జి రాచేటి సుబ్రహ్మణ్యం సమన్వయం చేశారు.

# కాంట్రాక్టు వ్యవస్థ వద్దు యాజమాన్యమే నేరుగా జీతాలు చెల్లించాలి

**ముత్తుకూరు జూన్ 3(మనసులో మాట)**



సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో కార్మికులకు ఇస్తున్న జీతాలను కాంట్రాక్టర్లు ద్వారా ఇవ్వడం వల్ల అవకతవకలు జరుగుతున్నాయని కావున ప్రాజెక్టు యాజమాన్యమే నేరుగా తమ ఖాతాలో జమ చేయాలని, అలాగే జీతాలు కూడా పెంచాలని ఆర్డీవో నాగ సంతోష అనూషను కార్మికులు కోరారు. నేలటూరు వద్ద ఉన్న ఎస్ ఈ ఐ ఎల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ లో పని చేస్తున్న కార్మికులు కాంట్రాక్టర్లు ద్వారా కాకుండా నేరుగా తమకు జీతాలు ప్రాజెక్టు యాజమాన్యం మే చెల్లించాలంటూ, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయాలంటూ, కాంట్రాక్టర్లు తమకు యాజమాన్యం ఇచ్చిన జీతాలు కాకుండా తగ్గించి ఇస్తున్నారంటూ, అలాగే పనిచేసే చోట భద్రతను ఏర్పాటు చేయాలని, సేఫ్టీ కోసం అవసరమైనటువంటి పరికరాలను ఏర్పాటు చేయాలంటూ 17 రోజులుగా కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా ప్రాజెక్టు ఎదుట చేయడం జరిగిన విషయం తెలిసింది. జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకొని పోవడంతో త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో కార్మికులతో చర్చలు జరిపేందుకు ఇక్కడికి రావడం జరిగిందని అలాగే ఫ్యాక్టరీల శాఖ, పొల్యూషన్ బోర్డ్ లేబర్ కమిషనర్ శాఖ పోలీస్ శాఖ సమన్వయంతో చర్చిలు సర్వమని కలెక్టర్ ఆదేశాను సార్ ఇక్కడ కార్మికుల సమక్షంలోనే ప్రాజెక్ట్ ఎదుట చర్చలు జరుపుతున్నామని ఆమె తెలిపారు. కార్మికులతో కార్మికులతో కాంట్రాక్టర్ ఏవిధంగా వారికి జీతాలు చెల్లిస్తున్నారు, ఏ వసతులు ఏర్పాటు చేస్తున్నారు ఒక్కొక్కరికి జీతం ఎంత ఇస్తున్నారు పేస్లిప్ ఇస్తున్నారా లేదా అనే పలు అంశాలను కాంట్రాక్టర్ల సమక్షంలోనే ఆమె కార్మికులను అడిగి తెలుసుకున్నారు. దీంతో కొంతసేపు కాంట్రాక్టర్లకు కార్మికులు మధ్య వాగ్వాదం జరిగింది. అలాగే రాజకీయ అధికారుల సైతం చర్చల్లో పాల్గొనడంతో అసలు ఒక్కొక్క కాంట్రాక్టర్ వద్ద ఎంతమంది పనిచేస్తున్నారు. వారికి ఏ విధమైనటువంటి అలవెన్స్ ఏర్పాటు చేస్తున్నారని పిఒలో ఉంటాయని వాటిని తెప్పించాలని ఆర్డీవో హుకుం చారీ చేశారు. దీంతో చేసేది లేక ప్రాజెక్టు యాజమాన్యం కాంట్రాక్టర్లు పిఓలను తీసుకుని వచ్చి చదివి వినిపించారు. దీంతో ఆగ్రహానికి లోనైనా కార్మికులు కాంట్రాక్టర్లు ఒక్కొక్కరు తమకు ప్రాజెక్టు యాజమాన్యం చెల్లించే దాంట్లో సుమారు 3000 రూపాయలు ఒక్కొక్కరు వద్ద నుండి తీసుకుంటున్నారని తెలియడంతో ఆవేదనకు గురయ్యారు. కొందరు కాంట్రాక్టర్లు కేవలం కొంతమంది మహిళల చేత 15 రోజులు మరికొందరి చేత 20 రోజులు ఆ విధంగా పనులు చేయించి చేసిన పని దినాలు తక్కువ గనక 5,000, 6,000 జీతాలు ఇస్తున్నారని అందువల్ల తమ కుటుంబాలు గొడవడం కష్టంగా ఉందని చెప్పడంతోఅధికారులు ఒక్కసారిగా షాకు కుగురయ్యారు. ఎందుకలా చేస్తున్నారు ని కాంట్రాక్టర్లను ప్రశ్నించగా కొందరు నెలల్లో పూర్తిగా పనులకు రారు అందువల్ల మరికొందరిని ఏర్పాటు చేసుకుని వారిని కూడా కొన్ని రోజులు విధులకు పిలుస్తున్నామని చెప్పడంతో ఇలా చేయడం తప్పు అంటూ ఆమె కాంట్రాక్టర్లను హెచ్చరించారు. అలాగే టెక్నికల్ పరంగా నిరంతరం ప్రాజెక్టులో పనులు జరగాల్సి ఉండగా అందుకోసం ప్రతి 20 మందిలో నలుగురిని స్పేర్ వర్కర్లను ఉంచుకోవాల్సిన పరిస్థితి ఉందని వారికి అదనంగా ప్రాజెక్టు యాజమాన్యం జీతాలు ఇవ్వడం లేదని కానీ వారు కూడా విధులు నిర్వహించిన వారికి కూడా జీతాలు చెల్లించాల్సి వస్తుందని జీతాలు కార్మికులకు తక్కువగా ఇస్తున్నామని ఒక కాంట్రాక్టర్ చెప్పడంతో ఆమె వెంటనే ప్రాజెక్ట్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరు వారికి అదనంగా చెల్లించాల్సి ఉండగా ఎందుకు చెల్లించడం లేదని ఆమె ప్రశ్నించారు. ప్రాజెక్టు వస్తే తమకు జీవన ఉపాధి మెరుగుపడుతుందని భావించి భూములను ప్రాజెక్టులకు ఇస్తే నేడు తమకు చాలీ చాలని జీతాలు ఇస్తూ వస్తువులతో గడపాల్సిన రోజులు వచ్చాయని స్థానిక గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్ ని విమర్శించడం తగదు

**ముత్తుకూరు జూన్ 3.(మనసులోని మాట)**




తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించడం తగదని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త భూపేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఈమెకు ఆయన బుధవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతోమాట్లాడుతూ పవన్కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2,000 మంది సాధకులతో సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోయినా ఆయన ఇంటి వద్ద నుంచే మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి కళ్ళు మూసుకుపోయిన కొంతమంది అవినీతి తెలంగాణ కాంగ్రెస్, కొంతమంది తెలంగాణ రాజకీయ నాయకులకి కళ్ళు తెరిపించే విధంగా స్పష్టంగా విడమరిచి విప్పి అర్థమయ్యే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు. పొన్నం ప్రభాకర్ ఒక జాతీయ పార్టీకి చెందిన వ్యక్తి ఒక పార్టీ అధినేత అయిన పవన్ కళ్యాణ్ ని విమర్శించడం తగదు అన్నారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడిన మాటలు ఇంకా అర్థం కాకపోతే జనసేన పార్టీ పేజీలోకి వెళ్లి ఒక్కొక్కటిగా చూసి విని తెలుసుకొని మానవత్వం ఉన్న భారతదేశం పైన భక్తి ఉన్న రాష్ట్రాల మధ్య కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టకుండా అందరూ కలిసికట్టుగా ఉండే విధంగా పవన్ కళ్యాణ్ తెలియజేయడం జరిగిందన్నారు. అజ్ఞానులారా విని తెలుసుకొని జ్ఞానులుగా మారండి దేశ సమగ్రతనీ కాపాడండి సమైక్యతను నిలబెట్టండి జాతి గౌరవాన్ని కాపాడండి అని తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు





**కొత్తచెరువు జూన్ 03 (మనసులో మాట)**

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలంలోని నారాయణ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు జరుగుతున్నాయంటూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పుస్తకాల విక్రయ గదిని విద్యాశాఖ అధికారుల సమక్షంలో సీజ్ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఏఐఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్ మాట్లాడుతూ, నారాయణ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల వద్దకు వెళ్లి పుస్తకాల విక్రయాలను అడ్డుకుని, వెంటనే విద్యాశాఖ అధికారులకు సమాచారం అందించామని తెలిపారు.అనంతరం అక్కడికి చేరుకున్న విద్యాశాఖ అధికారులు పరిస్థితిని పరిశీలించి పుస్తకాల గదిని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల వివరాలను నోటీస్ బోర్డుపై ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యం ఆ నిబంధనలను అమలు చేయడం లేదని ఆరోపించారు.

---

## కువైట్‌లో చిక్కుకున్న బాధిత మహిళను సురక్షితంగా స్వదేశానికి రప్పించిన జిల్లా యంత్రాంగం



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 3**

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన భాగ్యవతి అనే మహిళ ఉపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లి అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏజెంట్ చెప్పిన ఉద్యోగం కాకుండా ఇతర పనులు చేయించడంతో ఆమె తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో స్వదేశానికి తిరిగి రావాలని కోరుతూ సామాజిక మాధ్యమాల ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆమె వీడియోపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే స్పందించింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు, రాష్ట్ర విద్యా, ఐటీ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో జిల్లా యంత్రాంగం అత్యంత వేగంగా చర్యలు చేపట్టింది.తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీ వెంకటేశ్వర్ మరియు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,పర్యవేక్షణలో అదనపు ఎస్పీ శ్రీ వెంకట్రావు (పరిపాలన) వారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సంబంధిత అధికారుల సమన్వయంతో బాధితురాలి కుటుంబ సభ్యులను, సంబంధిత ఏజెంట్‌ను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడంతో భాగ్యవతి సురక్షితంగా భారతదేశానికి చేరుకొని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు భాగ్యవతి ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,మర్యాదపూర్వకంగా కలిసి తనను సురక్షితంగా స్వదేశానికి రప్పించడంలో సహకరించిన ప్రభుత్వ యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంత్రి శ్రీ నారా లోకేష్ తిరుపతి జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ అలాగే తనకు అండగా నిలిచిన అధికారులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.. విదేశాలకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులకు పూర్తి వివరాలు తెలియజేయడంతో పాటు సంబంధిత పత్రాల ప్రతులను భద్రపరచుకోవాలని సూచించారు. విదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే భారత రాయబార కార్యాలయం, స్థానిక అధికారులను లేదా కుటుంబ సభ్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మోసపూరిత ఏజెంట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

---

## స్విమ్స్ ప్రముఖ వైద్యులు డా. కారణి మునస్వామి గారి మృతికి నివాళి



- **ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వైద్యుడు**
- **స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి -డాక్టర్.ఆర్.వి.కుమార్**

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 3

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ అత్యవసర విభాగం నందు చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రిటైర్డ్ డా॥ మునస్వామి గారు ప్రమాదవశత్తు మరణించడం జరిగింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్ తెలియజేశారు. డా॥ మునస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించి. శ్రద్ధంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ... స్విమ్స్ నందు 1994 లో రెసిడెంట్‌గా చేరి, న్యూరాలజీ, కార్డియాలజీ విభాగాలలో పనిచేశారు. అనంతరం 1997 నుండి 2025 వరకు చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా (ఎస్.ఎ.జి. గ్రేడ్)గా బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేశారని, ఆయన సేవలను గుర్తించి అత్యవసర విభాగంలో తాత్కాలిక ప్రాతిపదికన తిరిగి ఆయనను విధులలో నియమించారని తెలిపారు. నిస్వార్థ సేవలందించిన డా॥ మునస్వామి ప్రమాదవశాత్తు మరణించడం స్విమ్స్‌కు తీరని లోటని అన్నారు. వేలాది రోగులకు ఆరోగ్యాన్ని అందించారని, ప్రజావైద్యుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని డాక్టర్. మునస్వామి గారిని కొనియాడారు.అత్యవసర విభాగం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా॥ శివశంకర్ మాట్లాడుతూ... నా సహచర వైద్యుడు డాక్టర్ మునస్వామి వైద్య వృత్తిలోనే కాకుండా సామాజిక సేవలోనూ ముందుండేవాడని తెలిపారు. అత్యవసరసేవలో సీనియర్ వైద్యుడిగా డా॥ మునస్వామి ఎన్నో క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. పేషంట్ల కుటుంబ సభ్యులతో మానవీయంగా మాట్లాడే వారిని గుర్తుచేసుకున్నారు. ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగపు వైద్యులు డా॥ మునస్వామి నివాళులు అర్పిస్తూ మన స్విమ్స్ కుటుంబంలో ఒక వెలుగును కోల్పోయామని, ఆయన వైద్య సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఆయన చేసిన వైద్య సేవలు అనేక జీవితాలకు వెలిగునిచ్చాయని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని వేడుకుంటున్నామన్నారు. డా॥ మునస్వామి గారి మృతికి సంతాపం తెలిపుతూ స్విమ్స్ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీన్ డా. అలోక్ సచాన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.నాగరాజ్ ,మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్, ఆర్.ఎం.ఒ. డా॥ కోటిరెడ్డి, డా॥ సతీష్, అత్యవసర విభాగపు వైద్యులు, వివిధ విభాగాధిపతులు, ఎస్టాబ్లిష్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ డా. అదికృష్ణయ్య, డిప్యూటీ రిజిస్ట్రార్ డా. ఎర్రంరెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి సునీత , స్విమ్స్ ఎంప్లాయిస్ మరియు నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సబ్యులు శ్రీ సోంప్రకాష్ గారు,సిబ్బంది తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలిపారు.

---

# క్రీడాకారులను అవమానిస్తున్న వైసిపి : టిడిపి



**శ్రీకాళహస్తి జూన్ 03 (మనసులో మాట) :**

తనకు రాజకీయ సమాధి కట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతకు ఉద్యోగమే లేకుండా చేయాలన్న కసితో, ఈ రాష్ట్ర యువతను గంజాయికి బానిసలుగా మార్చి నిర్వీర్యం చేసి, క్రీడాకారులను అవమానిస్తూ వారి డియస్సీ ఉపాధ్యాయ నియమాలపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు తీవ్రంగా ఖండించారు.డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై జగన్ రెడ్డి బృందం చేస్తున్న అబద్ధపు ప్రచారం దుర్మార్గపు చర్య అని, డీఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను నోటిపై చేయగా, అందులో 3 శాతం క్రీడా కోటా కింద 421 పోస్టులను కేటాయించగా, ఈ నియామక ప్రక్రియలో 3,600 మంది అభ్యర్థులు మొత్తం 5,326 దరఖాస్తులు సమర్పించగా, తుది ఎంపికలో 382 పోస్టులు మాత్రమే భర్తీ కాగా, ఇంకా 39 పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయని పేర్కొన్నారు.ఇలా కొన్ని పోస్టులు భర్తీ కాకపోవడాన్ని చూస్తేనే ఎంపిక ప్రక్రియ పూర్తిగా అర్హత, ప్రాధాన్యత, ప్రభుత్వ నిబంధనల ఆధారంగానే నిర్వహించబడినట్లు స్పష్టం చేస్తోందని, ఈ విషయాన్ని తెలివి తక్కువ జగన్ రెడ్డి బృందానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత తగిన విధంగా తెలియజేస్తుందని హెచ్చరించారు.తనకు రాజకీయ సమాధి కట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతకు ఉద్యోగమే లేకుండా చేయాలన్న కసితో, ఈ రాష్ట్ర యువతను గంజాయికి బానిసలుగా మార్చి నిర్వీర్యం చేసి, క్రీడాకారులను అవమానిస్తూ వారి డియస్సీ ఉపాధ్యాయ నియమాలపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు గంగనపల్లి రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# నేటి నుంచి సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

**వల్లూరు (మనసులో మాట):**



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు భూములను సారవంతం చేసేందుకు ఉపయోగపడే పచ్చిరొట్ట విత్తనాలను వల్లూరు మండలంలో నేటి నుంచి పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రాయితీపై అందించే జీలుగ, పిల్లిపేసర విత్తనాలు మండల కేంద్రానికి చేరుకున్నాయి. మండలానికి మొత్తంగా 200 క్వింటాళ్ల జీలుగ, 15 క్వింటాళ్ల పిల్లిపేసర విత్తనాలు మంజూరు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం వీటిపై భారీ రాయితీ కల్పిస్తోంది. సబ్సిడీ పోను కిలో జీలుగ విత్తనాలకు రైతులు రూ.80, పిల్లిపేసర విత్తనాలకు రూ.98 చెల్లించాల్సి ఉంటుంది. మండలంలోని ప్రధాన రైతు సేవా కేంద్రాలైన వల్లూరు, తపేట్ల, దుగ్గాయపల్లె, లేబాక, కోట్లూరు, టీజీ పల్లెలో ఈ పంపిణీ జరుగుతుంది. రైతులు ఈ మంచి అవకాశాన్ని త్వరితగతిన వినియోగించుకుని రాబోయే పంట దిగుబడిని పెంచుకోవాలని అధికారులు సూచించారు.

# పీఏబిఆర్ హంద్రీనీవా కాల్వలను అనుసంధానం చేయండి

- **ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మలకు పరిటాల శ్రీరామ్, ఎంపీ పార్థసారథి విజ్ఞప్తి**

**ధర్మవరం జూన్ 03 (మనసులో మాట)**



పీఏబీఆర్ కుడి కాలువ హంద్రీనీవా కాలువలను అనుసంధానం చేసి ధర్మవరం నియోజకవర్గంలో నీటి సమస్యలను తీర్చాలని టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిశారు. ఎస్ఐఆర్ సమావేశంలో భాగంగా విజయవాడకు వెళ్లిన శ్రీరామ్ హిందూపురం ఎంపీ పార్థసారథితో కలిసి మంత్రి నిమ్మలతో భేటి అయ్యారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతాంగానికి సాగు, తాగునీటి భద్రత కల్పించాల్సిన అవసరం గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత కారణంగా పీఏబీఆర్ కెనాల్ పరిధిలోని చెరువులు పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కాలువ ద్వారా రెండు జిల్లాల్లో 49 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీరు అందించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ ద్వారా వస్తున్న నీరు సరిపోవటం లేదని అందుకే హంద్రీనీవా కాలువ ద్వారా అనుసంధానం చేస్తే ఈ చెరువులకు పూర్తిస్థాయిలో నీరు అందించవచ్చన్నారు. 150 క్యూసెక్కుల నీటిని 70 రోజులపాటు విడుదల చేసే విధంగా 0.90 టీఎంసీ నీటి కేటాయింపు అవసరం ఉందని ఈ లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.4.50 కోట్ల వ్యయం అవసరమవుతుందన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగకరమైన హంద్రీనీవా ఫేజ్-2లో జిల్లేడు బండ రిజర్వాయర్ ప్రాజెక్టుకు సంబంధించిన మార్పులు చేయాల్సిన అవసరం గురించి కూడా వివరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతిపాదిత 2.41 టీఎంసీల సామర్థ్యం కారణంగా భారీ స్థాయిలో వ్యవసాయ భూములు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని రైతులు, భూ యజమానులు ఆందోళనలో ఉన్నారన్నారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.0 నుంచి 1.5 టీఎంసీల మధ్య లేదా సాంకేతికంగా అనుకూలమైన స్థాయికి మార్చే అవకాశాలను పరిశీలించాలని కోరడం జరిగిందన్నారు. ప్రాజెక్టు ప్రయోజనాలు కొనసాగుతూనే భూముల ముంపు, నిర్వాసితుల సంఖ్య గణనీయంగా తగ్గేలా ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కోరారు. మరోవైపు రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కూడా శ్రీరామ్, ఎంపీ పార్థసారథి కలిశారు. ధర్మవరం నియోజకవర్గంలో రహదారి, వంతెనల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరం - ఎన్.హెచ్ 42 రహదారిపై దెబ్బతిన్న కాజ్‌వేకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని కోరారు. కాజ్‌వే పక్కనున్న చెక్‌డ్యామ్ ప్రతి వర్షాకాలంలో పొంగిపొర్లడం వల్ల కొన్ని రోజుల పాటు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. గుట్టకిందపల్లి, గూడ్స్‌షెడ్ కొట్టాల, గొట్లూరు, సుబ్బారావుపేట, సంగమేశ్వరం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే ఇక్కడ కాజ్ వేకి మరమ్మతులు చాలా అవసరం అని.. ఇందు కోసం రూ.90 లక్షలు మంజూరు చేయాలన్నారు. ధర్మవరం-ధర్మపురి రహదారిలో గంగమ్మగుడి సమీపంలో చిత్రావతి నదిపై ఉన్న లోలెవల్ కాజ్‌వే స్థానంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మపురి, మల్లాకాలువ, దర్శనమల, వెంకటతిమ్మాపురం, రావులచెరువు, నేలకోట, నేలకోట తండా, ఏలుకుంట్ల గ్రామ పంచాయతీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.30 కోట్లు అవసరం ఉంటుందని వివరించారు. శ్రీరామ్ ఇచ్చిన విజ్ఞప్తులపై మంత్రులు రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలను కచ్చితంగా పరిశీలించి.. తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# లోకేష్ అన్నా.. నాకు మూడు చక్రాల బండి ఇప్పించు ఓ వికలాంగుడి విజ్ఞప్తి



- **కూటమి ప్రభుత్వంపై ఆశలతో చేతులు జోడించి వేడుకుంటున్న - చేరం యేషోబు**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)**

నాయుడుపేట మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన చేరం యేషోబు అనే వికలాంగ యువకుడు తనకు జీవనాధారంగా ఒక మూడు చక్రాల మోటార్ వాహనాన్ని (స్కూటీ) ఇప్పించాలంటూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని వేడుకుంటున్న వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారింది. రెండు కాళ్లు పడిపోయి దీనస్థితిలో ఉన్న ఆ యువకుడు.. చేతులు జోడించి అన్నా లోకేష్ అన్నా.. నాకు ఒక బండి ఇప్పించి సాయం చేయి అంటూ ఆవేదనతో అడుగుతున్న తీరు స్థానికులను కన్నీరు పెట్టిస్తోంది. ప్రజా సమస్యలపై 'ట్విట్టర్/ఎక్స్' వేదికగా క్షణాల్లో స్పందిస్తూ సాయం చేసే నారా లోకేష్ .. ఈ కమ్మవారిపాలెం అభాగ్యుడి దీనస్థితిపై కూడా మానవత్వంతో స్పందించి, తక్షణమే మూడు చక్రాల వాహనం అందేలా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# మరోసారి తమ నిజాయితీ చాటుకున్న తిరుమల ట్రాఫిక్ పోలీసులు

- **పోగొట్టుకున్న విలువైన బ్యాగును యజమానికి క్షేమంగా అప్పగించిన తిరుమల ట్రాఫిక్ పోలీసులు**
- **బ్యాగులో సుమారు రూ.4.50 లక్షల విలువైన బంగారు తాళిబొట్టు గుర్తింపు.**
- **కుటుంబ సభ్యులను గుర్తించి వెంటనే సంప్రదించిన ట్రాఫిక్ సిబ్బంది.**
- **పోలీసుల నిజాయితీ, సేవాభావానికి బాధిత కుటుంబ సభ్యుల ప్రశంసలు.**

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)జూన్ 3**



కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ ప్రాంతానికి చెందిన శ్రీ సునీల్ కుమార్ గారు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం నిమిత్తం తిరుమలకు విచ్చేశారు. దర్శనానికి వెళ్తున్న క్రమంలో పీఏసీ-3 సమీపంలో తమ బ్యాగును అనుకోకుండా మరిచిపోయారు. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న తిరుమల ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ జి.వి. రావు గారు ఆ బ్యాగును గుర్తించి పరిశీలించగా, అందులో కుటుంబ సభ్యుల వివరాలతో పాటు సుమారు 30 గ్రాముల బరువు గల, సుమారు రూ.4,50,000 విలువైన బంగారు తాళిబొట్టు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే బ్యాగులో లభించిన వివరాల ఆధారంగా కుటుంబ సభ్యులను గుర్తించి సంప్రదించిన ట్రాఫిక్ పోలీసులు, బ్యాగును సురక్షితంగా వారికి అప్పగించారు. తమ విలువైన వస్తువులు తిరిగి లభించినందుకు శ్రీ సునీల్ కుమార్ గారు మరియు వారి కుటుంబ సభ్యులు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ జి.వి. రావు గారికి, అలాగే తిరుమల ట్రాఫిక్ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ, "ప్రజల ఆస్తులను భద్రంగా కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత. ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ జి.వి. రావు గారు చూపిన నిజాయితీ, విధి నిర్వహణ పట్ల అంకితభావం అభినందనీయం. ఇలాంటి సంఘటనలు పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతాయి. ప్రజల భద్రత, ఆస్తుల రక్షణ కోసం తిరుపతి జిల్లా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న పోలీసు సిబ్బందిని అభినందిస్తున్నాను" అని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- అట్టహాసంగా ప్రారంభమైన తిరుపతి కార్పోరేట్ క్రికెట్ లీగ్

**తిరుపతి బ్యూరో, మే 3 మనుసులో మాట:**




రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత మంత్రి నారా లోకేష్ క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంలోనూ, క్రీడలను ప్రోత్సహించడంలోనూ ముఖ్య పాత్ర పోషిస్తున్నారాని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. తిరుపతిలో మొట్టమొదటిసారిగా చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్(సిడిసిఏ) ఆధ్వర్యంలో గొల్లవాని గుంటలోని నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణంలో తిరుపతి కార్పొరేట్ లీగ్ టోర్నీని బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్), అగర్వాల్ ఐ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుమంత్ డాక్టర్ సుమంత్ రెడ్డి, ఎడిఫై అధినేత ప్రణీత్, జనసేన పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, సిడిసిఏ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి సతీష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రికెట్ ప్రపంచంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఆట అని, మారుమూల ప్రాంతాల్లో కూడా క్రికెట్ ని ఎంతో ఇష్టంగా ఆడతారన్నారు. అటువంటి క్రికెట్ ని 30 సంవత్సరాలు వయసు పైబడిన వారికి కూడా ఆడే అవకాశాన్ని కల్పించడం నిజంగా అభినందనీయమన్నారు. అదికూడా యూట్యూబ్ లో ప్రత్యేక ప్రసారం ద్వారా తిలకించే అవకాశాన్ని ప్రేక్షకులకు కల్పించిన క్రికెట్ విజయ్ కి అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సాన సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. తిరుపతిలో సిడిసిఏ ఆధ్వర్యంలో ఎంత మంచి టోర్నీ నిర్వహించడం నిజంగా అభినందనీయమని, ముందు ముందు మరిన్ని టోర్నీలు నిర్వహిస్తూ జిల్లాలో క్రికెట్ ను మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఏసీఏ జాయింట్ జాయింట్ సెక్రటరీ క్రికెట్ విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లాల నుంచి ఇండియాకు క్రికెట్ క్రీడాకారులను ఆడించాలనే లక్ష్యంతో ఏసీఏ ముందుకు వెళుతున్నదన్నారు. అందులో భాగంగానే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సిపిఎల్ 1, సిపిఎల్ 2 నిర్వహించి క్రీడాకారులను మరింత ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ రెండు సీజన్లలో క్రీడాకారులు ఎంతో అద్భుతంగా రాణించి వారి ప్రతిభను నిరూపించుకున్నారన్నారు. మ్యాచ్ లు అన్ని ప్రత్యక్ష పరుస్తారం ద్వారా నిర్వహించడం వలన వారి ప్రతిభను మరింత ఎక్కువమంది చూడగలిగారన్నారు. అదేవిధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన క్రికెట్ క్రీడాకారులలో ఉత్సాహం నింపాలనే ఉద్దేశంతో ఈ తిరుపతి కార్పొరేట్ లీగ్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో ఎంతో ఉత్సాహంగా ఎనిమిది టీములు పాల్గొనడం జరిగిందని, అన్ని మ్యాచ్లు ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముందు ముందు మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి క్రీడాకారులు మరింత ఉత్సాహం నింపనున్నట్లు పేర్కొన్నారు. అగర్వాల్ ఐ హాస్పిటల్ ఎండి డాక్టర్ సుమంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతాయన్నారు. ముఖ్యంగా క్రికెట్ ఆడే క్రీడాకారులు కళ్ళకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎడిఫై అధినేత ప్రణీత్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా క్రికెటర్ అసోసియేషన్ రెండు సంవత్సరాలలోనే క్రికెట్ జిల్లాలో ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. సిపిఎల్ 1,2 ద్వారా ఎంతోమంది క్రీడాకారులకు ఉన్నత స్థాయిని కల్పించిందని పేర్కొన్నారు. క్రికెట్ క్రీడాకారుల అభివృద్ధికి ఇంతలా కృషి చేస్తున్న సిడిసిఏ కి తాము ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిసిఏ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి కార్యదర్శి సతీష్ యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీధర్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కోలాహరి, సభ్యులు సత్య శ్రీనివాస్, మురళి యాదవ్, నరసింహులు, దివాకర్ , ప్రకాష్ నాయుడు, జనసేన నాయకులు బాబ్జి, మధు రాయల్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, కోచ్ అనిత, అంజి, ఫిజియో మీనా, జ్యోతి, పెద్ద సంఖ్యలో క్రికెట్ క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో "అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమం "!!

- ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ సరస్వతి!!!

**ముదిగుబ్బ జూన్ 3: ( మనసులో మాట)**



మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 2 లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు బడిబాట పట్టేలా అవగాహన కలిగించేందుకు"అంగన్వాడి పిలుస్తోంది " కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిపిడిఓ సరస్వతి హాజరయ్యారు. అంగన్వాడి సెంటర్ నుంచి ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి గవర్నమెంట్ స్కూల్లో చేరేందుకు విద్యారంభ సర్టిఫికెట్ అందించడం జరిగింది. సిపిడిఓ సరస్వతి మాట్లాడుతూ, విద్యా వ్యవస్థకు అంగన్వాడి సెంటర్ల ఆవశ్యకత అత్యంత కీలకమని బాల్య దశ నుంచి పిల్లలకు వినోదంతో పాటు విద్యను అందించే ప్రక్రియ సాగిస్తుండడం ఒక శుభ పరిమాణం అని తెలిపారు కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పంపించి ప్రాథమిక విద్యను బలపరుచుకోవాలని సూచించారు కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ చంద్రమ్మ మరియు ముదిగుబ్బ సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రహదారి పక్కన కంపచెట్ల తొలగింపు

**ధర్మవరం జూన్ 03 (మనసులో మాట)**



శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లు, పొదలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో వాటి తొలగింపుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా పంచాయతీ ఆధ్వర్యంలో జేసీబీ యంత్రం సహాయంతో రహదారి పక్కన పెరిగిన కంపచెట్లు, ముళ్లపొదలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. దీంతో రహదారిపై ప్రయాణించే వాహనదారులకు మెరుగైన దృశ్యమానత లభించడంతో పాటు ప్రమాదాల అవకాశాలు తగ్గనున్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి ఎల్లప్ప, టీడీపీ నాయకుడు చెన్నారెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## దళితుల సమస్యలను పరిష్కరించండి కలెక్టర్ ఆఫీస్ లో వినతి పత్రం



**ముదిగుబ్బ జూన్ 3 : (మనసులో మాట)**

ముదిగుబ్బ మండలంలో దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ముదిగుబ్బ మండల టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు సాకే రంగనాయకులు బుధవారం పుట్టపర్తి లో ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కు వినతిపత్రం అందించారు. ముదిగుబ్బ మండలంలోని దళితులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రెండవ సచివాలయం నిర్వహిస్తున్న అంబేద్కర్ భవనాన్ని తిరిగి ఎస్సీలకే అప్పగించాలని కోరారు. అలాగే ఎస్సీ కాలనీల్లో రోడ్లు, వీధి లైట్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దళితుల భూములను ఆక్రమించిన అగ్రకులస్తుల నుంచి భూములను తిరిగి ఇప్పించాలని, ఎస్సీ కాలనీలో స్మశానవాటిక ఏర్పాటు చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# మధ్యాహ్న భోజన వంట సిబ్బందికి శిక్షణా తరగతులు

- ఎం ఈ ఓ లు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి.

**ధర్మవరం జూన్ 03 (మనసులో మాట)**



పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో పాఠశాలలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ వంట మనుషులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని మండల విద్యా శాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాను ప్రకారం కుక్ అండ్ హెల్పర్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో ధర్మారం మండలంలోని 101 పాఠశాల మధ్యాహ్నం భోజన ఏజెన్సీ వంట మనుషులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం లో విద్యార్థిని విద్యార్థులు అందరికీ పౌష్టిక ఆహారం అందించాలని, పోషక ఆహారం అందని యెడల విద్యార్థులు ఏ విధంగా నష్టపోతున్నారు వివరించడం జరిగింది అని తెలిపారు. విద్యార్థులకు ప్రతి వారము మెనూ ప్రకారం భోజనం అందించాలని చిక్కీలు, కోడిగుడ్లు రాగి పాత్రలు జావా మొదలగు వాటిని సమయానికి అందించాలని ఏజెన్సీ దారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వము చాలా ఖర్చు పెడుతున్నారని సమయానికి బిల్లులన్నీ ఏ నెల ఆ నెల వచ్చేటట్లు చూస్తున్నామని తెలియజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలోసి ఆర్ ఎం టి లు కంప్యూటర్ ఆపరేటర్ అంజనమ్మ, అకౌంటెంట్ శేఖర్, వరలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, నిర్మల ,ఆనంద్, శివ మొదలగు వారు పాల్గొన్నారు.

# సత్యవేడులో ఘనంగా 'అన్నా క్యాంటీన్' ప్రారంభం - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 3**



ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, సత్యవేడు నియోజకవర్గంలో నిరుపేదల ఆకలి తీర్చే "అన్నా క్యాంటీన్" ను స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం అధికారులు, నాయకులు మరియు ప్రజల సమక్షంలో అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు క్యాంటీన్ లోని భోజనాన్ని స్వయంగా తిని పరిశీలించారు. ఒక ఫైవ్ స్టార్ హోటల్ తరహాలో అత్యంత బ్రహ్మాండంగా, పరిశుభ్రంగా నడుస్తూ నిరుపేదలకు నాణ్యమైన భోజనం అందించడం నిజంగా ఒక గొప్ప వరం మరియు సంతోషకరమైన విషయమని ఆయన కొనియాడారు. ప్రతి మండల కేంద్రంలో ప్రతి చోటా అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తే ప్రజలకు నిజమైన 'అన్నదాత సుఖీభవ' అందించినట్లు అవుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. నిరుపేదలు, కూలీలు పనుల నిమిత్తం టౌన్‌కు వచ్చినప్పుడు ఆకలితో ఇబ్బంది పడకుండా ఈ క్యాంటీన్లు ఎంతో సహాయపడతాయని వివరించారు. ఆకలి అన్న వారికి అన్నం పెట్టడం ద్వారా పార్టీకి, ప్రభుత్వానికి ప్రజల్లో ఎనలేని గొప్ప పేరు వస్తుందని, అందుకే సత్యవేడు నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి గారిని కోరనున్నట్లు ప్రజల ఎదుట, అధికారుల సమక్షంలో ప్రకటించారు. నిరుపేద ప్రజలకు మన ప్రభుత్వం ఏం చేస్తోందో వివరిస్తూ, ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలబడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొని అన్నా క్యాంటీన్ ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని అరికడదాం-పర్యావరణాన్ని రక్షించుకుందాం

**బద్వేలు, మనసులో మాట , జూన్ 3:**



ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టి పర్యావరణాన్ని కాపాడుకుందామని బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, బద్వేలు గురుమూర్తి పేర్కొన్నారు.బద్వేలు పట్టణం లో నెల్లూరు రోడ్డు నుండి రూపురాం పేట శివాలయం రోడ్డు నందు శివాలయం గుడి, వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నుండి సిమెంటు రోడ్డు ప్రక్కన కుప్పలు గా పడి వున్న ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్ల ఫోటోల వీడియోలు పట్టణ అభివృద్ధి సొసైటి వారికి వచ్చినవి. వాడకాలను నివారించలేక పోవడంవలన పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పశువులు,జంతువులు ప్లాస్టిక్ లో వున్న వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్ కవర్లను, ప్లేట్లను తిని అనారోగ్యానికి గురై మరణిస్తున్నాయి అని అన్నారు. కావున మున్సిపల్ అధికారులు వెంటనే పట్టణ పరిధిలో పారిశుధ్యం మెరుగుపరచి ప్లాస్టిక్ అమ్మకం,వాడకాన్ని అరికట్టుటకు తగిన కఠిన చర్యలు తీసుకోవాల్సినదిగా పట్టణ అభివృద్ధి సొసైటీ కోరుచున్నది.

# వైఎస్ఆర్సిపి నియోజకవర్గస్థాయి బి ఎల్ ఏ లతో సమావేశం



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 3**

తిరుపతి జిల్లా నాయుడుపేట డిఎస్ఆర్ కళ్యాణ మండపం లో వైయస్సార్సీపి సూళ్లూరుపేట నియోజకవర్గ స్థాయి బి ఎల్ ఎ ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ సంజీవయ్య పాల్గొన్నారు . ఈనెల 5వ తేదీ నుంచి జరగనున్న కొత్త ఓటర్ల జాబితా పై సంబంధించిన బిఎల్ఏలు సర్వేలో పాల్గొని నాణ్యమైన ఓటరు జాబితా తయారు చేయాలని సూచించినట్లు సమాచారం. ఈ సమావేశంలో నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలు బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న రామమూర్తి



- పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను వితరణ

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 03:**

నెల్లూరు జిల్లా కావలి పట్టణం నివాసులు రామమూర్తి వారి తల్లి కీ శే ఆర్ రాధమ్మ జ్ఞాపకార్థంగా పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ ద్వారా కుట్టు శిక్షణ నేర్చుకున్న ప్రసన్న అనే నిరుపేద అమ్మాయికి స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను అందజేశారు. పై కార్యక్రమంలో దాత రామమూర్తి , కుట్టు శిక్షణా ట్రైనర్ శిరీష, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత రామమూర్తి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన ఇంట్లో జరిగే పుట్టినరోజులు, పెళ్లిరోజు మరియు వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు, సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నానని చెప్పారు. దానిలో భాగంగానే నేడు వారి తల్లి కీ శే శ్రీమతి ఆర్.రాధమ్మ జ్ఞాపకార్థంగా పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను అందజేశానని తెలిపారు. గతంలో కూడా వారి తండ్రి జ్ఞాపకార్థంగా మరో మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను అందజేయడం జరిగిందని తెలిపారు. పేద మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉచిత కుట్టు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్ సురేంద్రను అభినందించారు. మహిళా సాధికారత కోసం చేస్తున్న కృషి చేయడం గొప్ప విషయం అని తెలిపారు.రాబోయే రోజుల్లో సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేకమందికి సేవలందిస్తానని తెలిపారు. కుట్టు మిషన్ తీసుకున్న మహిళ మాట్లాడుతూ తనకు ఉచితంగా కుట్టు శిక్షణ నేరిపించడమే కాకుండా స్వయం ఉపాధి నిమిత్తం

# ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించండి

- **పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పారిశుధ్యం, రక్షిత మంచి నీరు ఏర్పాటును పర్యవేక్షించాలి**
- **జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతిబ్యూరో జూన్ 03 మనుసులో మాట:**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా జూన్ 07 నుండి జూన్ 20 వరకు రెండు వారాలు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయం తో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం పి జి ఆర్ ఎస్ వినతుల పరిష్కారం, జలాధార - జలహారతి, యోగాంధ్ర, పాఠశాల పునః ప్రారంభం, తదితర కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే మండల స్థాయి పిజిఆర్ఎస్ కు వచ్చే సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, మండల స్థాయిలో సమస్యల పరిష్కారం పై అలసత్వం చూపుతున్న కారణంగా జిల్లా స్థాయిలో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కు వినతులు పోటెత్తుతున్నాయన్నారు. జిల్లాలో ఏప్రిల్ 6 నుండి జూన్ 1 వరకు సుమారు 9 వారాల పాటు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మండల స్థాయిలో ఒక్క దరఖాస్తు కూడా అందకపోవడం శోచనీయమన్నారు. తహశీల్దార్ లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమం పై అవగాహన కలిగించాలన్నారు. పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జలాధార - జలహారతి కార్యక్రమం ద్వారా జిల్లాలో డ్వామా, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మిగిలిన కార్యక్రమాల కంటే ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 80 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన పనులు శుక్రవారం లోపు పూర్తి చేయాలన్నారు. భూగర్భ జల మట్టం గత సంవత్సరం తో పోల్చుకుంటే కొంత తక్కువగా ఉన్నదని, జలాధార - జలహారతి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ పనులు చేపట్టి భూగర్భ నీటి మట్టం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఏపిఓ, ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ లు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన జలధార - జల హారతి పథకం లో భాగంగా మండల పరిధిలో చేపట్టిన నీటి సంరక్షణ పనుల పై ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఏక్ ఫెడ్ మా కె నామ్ (అమ్మ పేరు పై ఒక చెట్టు) కార్యక్రమం లో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గృహాల వద్ద నెలకు తగిన విధంగా చెట్లను ఎంపిక చేసి నాటి వాటి సంరక్షణ పనులు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం పై ప్రణాళికలను రూపొందించాలన్నారు. జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో తరగతి గదులు, విశ్రాంతి గదులు, వంట గది, మారుగుదొడ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగు నీటి ట్యాంక్ లను శుద్ధి చేయించి నీటిని నింపాలని సూచించారు. వంట శాలకు అవసరమైన సామగ్రితో పాటు వంట గ్యాస్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా చూడాలన్నారు. అంతర్జాతీయ యోగాంధ్రలో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా జూన్ 7 నుండి 20 వరకు రెండు వారాలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎం పి డి ఓ లు, జిల్లా స్థాయిలో సోషల్ వెల్ఫేర్ డి డి లు నోడల్ అధికారిగా ఉండి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమం లో భాగంగా జూన్ 7 న ఎస్ వి జూ పార్క్ నందు జూన్ 12 న చంద్రగిరి కోట నందు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన మాస్టర్ ట్రైనర్ల ఎంపిక, పిడి ట్రైనర్ ల ఎంపిక చేపట్టాలన్నారు. టూరిజం, డిఈఓ, సంక్షేమ వసతి గృహాల అధికారులు కార్యక్రమ నిర్వహణ భాధ్యత చూసుకోవాలన్నారు. ఎన్ జి ఓ లను, యోగా అభ్యాసకులను కార్యక్రమం లో భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, తహశీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ లు, డ్వామా ఏ పి డి లు, ఏ పి ఓ లు, సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

**గూడూరు ( మనసులో మాట ) జూన్ 03:**



గూడూరు 2వ పట్టణం 4 వ క్లస్టర్ 18,15 యూనిట్లు సమావేశాలలో యూనిట్ ఇంచార్జ్ లు అబ్దుల్ రహీమ్, ఇశ్రాయేల్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల పక్షపాతి, ప్రజాసేవకుడైన ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబం తో సంతోషం గా ఉండాలని, రాజకీయంగాఇంకా ఉన్నత పదవులు పొంది ప్రజాసేవలో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో 4వ క్లస్టర్ కు సంబందించిన క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, యూనిట్ కో ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్ లు, బూత్ కో కన్వీనర్ లు, ఎ. ఎం. సి. డైరెక్టర్, దేవస్థానం మెంబర్లు, వార్డుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై అసత్య ప్రచారం మానుకోవాలి

**బద్వేలు , మనసులో మాట, జూన్ 3 :**



డీఎస్సీనియామకాల్లో అక్ర మాలు జరిగాయంటూ వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరా ధారమైన వని, విద్యార్థులు, నిరుద్యో గ యువ తను తప్పుదోవ పట్టించే రాజకీయ కుట్రలకు పాల్పడు తున్నారని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. బుధవారం విడుదల చేసిన ప్రకట నలో ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో అత్యధికంగా 11 డీఎస్సీలు ప్రకటించి వేలాది మంది యువతకు ఉద్యోగ, అవకాశాలు కల్పిం చిన ఘనత, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడిదేనని పేర్కొన్నారు. డీఎస్సీ పేరుతో హామీలు ఇచ్చి నిరుద్యోగు లను మోసం చేసిన చరిత్ర వైసీపీ అధినేత, జగన్దేనని విమర్శించారు. యువతను మభ్యపెట్టడంలో జగన్ను మించిన నాయకుడు లేరని ఉద్యోగ, నియామకాలను కూడా రాజకీయ ప్రయోజ నాల కోసం ఉపయోగిం చారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆశయా లను నెరవేర్చే లక్ష్యంతో పారదర్శకంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

## సబ్సిడీ వేరుశెనగ విత్తనకాయలు రిజిస్ట్రేషన్ చేసుకోండి

- **మండల వ్యవసాయ అధికారి ఎన్. ఎం. ముస్తఫా**

**ధర్మవరం జూన్ 03 (మనసులో మాట)**



సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల కొరకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి అని మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎం. ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం మండలో వేరుశెనగ కాయలు కావాల్సిన రైతన్నలు మీ పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రంలో ఆధార్, పట్టాదారు పాస్ బుక్ లతో రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా వారు తెలిపారు. ధర్మవరం మండలానికి కె6 రకం 2023 క్వింటల్, కె1812రకం90 క్వింటల్,టిసిజిఎస్GS16941300క్వింటల్ కేటాయించడం జరిగింది అని తెలిపారు. సకాలంలో వర్షాలు పడినందున రైతన్నలు అందరు విత్తనం వేసుకోవాలి అని తెలియజేసారు.40 శాతము రాయితీ తో వేరుశెనగ విత్తన కాయలును ఒక్కో రైతుకు గరిష్టంగా 3 బ్యాగులు ( 90 కేజీలు )ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తూ రాయితీ విత్తనాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.1బస్తా : పూర్తి ధర 3060/ (రూ. 1224 రాయితీ పోను మిగిలిన ధర. 1836 / రైతు వాటా )2బస్తాలు : పూర్తి ధర : 6120 ( రూ. 2448 రాయితీ పోను మిగిలిన రూ.3672/ రైతు వాటా )3 బస్తాలు : పూర్తి ధర : 9,180 (రూ. 3,672 రాయితీ పోను మిగిలిన రూ. 5,508/రైతు వాటా ). కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతు సోదరులకు తెలియజేశారు.